





RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం – మా పంతం








కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 261 గురువారం, అక్టోబర్ 08 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com


### అక్రమ క్రమబద్ధీకరణకు అధికారుల

# నిర్లక్ష్యమే కారణమా?

- క్రమబద్ధీకరణలో అక్రమాలపై ప్రభుత్వం మెమో ఇచ్చినా స్పందన కరువు
- నకిలీ పీహెచ్‌డీ సర్టిఫికెట్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు
- రెగ్యులర్ లెక్చరర్లకు నోషనల్ ప్రమోషన్లలో అన్యాయం
- డబ్బులతో సీనియారిటీ జాబితాలో జూనియర్లకు చోటు కల్పించారన్న ఆరోపణలు
- డీపీసీ రద్దు వెనుక అసలు కారణమేంటన్న ప్రశ్నలు
- అక్రమ అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని క్యూజీడీఎల్ఏ డిమాండ్




**హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి**
డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్ల క్రమబద్ధీకరణ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, కొందరు ప్రిన్సిపాళ్ల అత్యుత్సాహం కారణంగానే అక్రమ క్రమబద్ధీకరణకు మార్గం ఏర్పడిందని క్వాలిఫైడ్ గవర్నమెంట్ డిగ్రీ లెక్చరర్ల అసోసియేషన్ ఆరోపించింది. అధికారులు విచక్షణారహితంగా వ్యవహరిస్తున్నా వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. క్రమబద్ధీకరణ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయడంతో పాటు నకిలీ పీహెచ్‌డీ సర్టిఫికెట్ల చలామణికి కూడా భారీ మొత్తాలు వెచ్చించినట్లు ఆరోపణలు రావడం విద్యావ్యవస్థకు అవమానకరమని సంఘం పేర్కొంది. ఇలాంటి వ్యవహారాలపై విద్యావంతులు సైతం మౌనం వహించడం పరిస్థితి మరింత దిగజారడానికి కారణమవుతోందని తెలిపింది.

క్రమబద్ధీకరణలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని ప్రభుత్వం నుంచి కమిషనర్‌కు మెమో జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని సంఘం ఆరోపించింది. ఈ వ్యవహారంపై కమిషనరేట్ స్థాయిలోనే అక్రమాలకు అవకాశం కల్పిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొంది. ఈ అక్రమాల ప్రభావం రెగ్యులర్ లెక్చరర్లపై పడుతోందని సంఘం తెలిపింది. నోషనల్ ప్రమోషన్ ఇవ్వాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, 07-03-2022న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వాటిని అమలు చేయకుండా పెండింగ్‌లో ఉంచారని ఆరోపించింది. అర్హత కలిగిన రెగ్యులర్ లెక్చరర్లకు న్యాయం జరగకుండా చేయడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొంది. అలాగే డబ్బులు తీసుకుని జూనియర్లను సీనియారిటీ జాబితాలో పైకి తీసుకువచ్చారనే ఆరోపణలు ఉన్నాయని సంఘం తెలిపింది. ఇప్పుడు వారిని వెనక్కి పంపడం అధికారులకు ఇబ్బందిగా మారడంతో వారిని కాపాడేందుకు డీపీసీని రద్దు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొంది. కాలేజీలను ఇన్‌చార్జిల ఆధీనంలోనే కొనసాగించడం వెనుక కూడా ఇదే కారణమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని తెలిపింది. డిగ్రీ కళాశాల స్థాయి పదోన్నతులకు అర్హత లేని ఓ వ్యక్తి బ్రోకర్‌గా వ్యవహరిస్తూ అధికారుల అండదండలతో ప్రిన్సిపాల్ పదోన్నతులు ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం ఉందని సంఘం ఆరోపించింది. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై ఏసీబీ దృష్టి సారించినట్లు సమాచారం ఉన్నప్పటికీ సంబంధిత వర్గాల్లో భయం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో డిగ్రీ కళాశాలల్లో క్రమబద్ధీకరణ, పదోన్నతులు, సీనియారిటీ జాబితా తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని క్యూజీడీఎల్ఏ అధ్యక్షుడు డా. టి.ఎస్. ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి డా. బి. బాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ వ్యవహారాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి వారు విజ్ఞప్తి చేశారు.

### 5వ తరగతి విద్యార్థులపై బెత్తం దెబ్బలు..

# టీచర్ సస్పెన్షన్



**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**
వరంగల్ జిల్లా నెక్కొండ లోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు)లో 5వ తరగతి విద్యార్థులపై ఇంగ్లీష్ టీచర్ బెత్తంతో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. విద్యార్థులను ఉపాధ్యాయురాలు రజిని బెత్తంతో కొట్టినట్లు సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద సుమోటోగా స్పందించారు. ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టేందుకు ఎంపీడీవోను నియమించారు. విచారణ అనంతరం సమర్పించిన నివేదిక ఆధారంగా ఇంగ్లీష్ టీచర్ రజినిని సస్పెండ్ చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు. విద్యార్థులపై ఎలాంటి వేధింపులు, శారీరక దాడులను సహించేది లేదని కలెక్టర్ సత్యశారద స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# నేనే రాజు.. నేనే మంత్రి అన్న చందంగా ఇంచార్జ్ డీపీవో తీరు

- అధికార దుర్వినియోగానికి బలవుతున్న ప్రజలు?
- పీఆర్ శాఖ పై అవగాహనా లోపం.. అడిగితే స్పందన కరువు.. జిల్లా ప్రజలకు ఇక్కట్లు!
- ఫోన్ చేసినా స్పందించరంటూ ప్రజలు, ప్రజాప్రతినిధుల ఆవేదన

**జోర్దార్ ప్రతినిధి, పెద్దపల్లి. అక్టోబర్ 7:**
జిల్లా పంచాయతీ అధికారిగా కీలక బాధ్యతలు నిర్వహించాల్సిన ఇంచార్జ్ డీపీవో పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారిణి వ్యవహారశైలి అందుకు భిన్నంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. “నేనే రాజు.. నేనే మంత్రి” అన్న చందంగా వ్యవహరిస్తూ, తన పరిధిలోని వ్యవస్థపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రజల సమస్యలపై స్పందన ఏదీ?**
జిల్లా స్థాయిలో కీలకమైన పదవిలో ఉన్న ఇంచార్జ్ డీపీవోను తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు సంప్రదిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన ఉండటం లేదని పలువురు వాపోతున్నారు. ఫోన్ ద్వారా సంప్రదించినా స్పందించకపోవడం, మాట్లాడిన సందర్భాల్లో కూడా సమస్యను పూర్తిగా తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పీఆర్ డిపార్ట్మెంట్ పై అవగాహనా లోపంతోనే నిర్ణయాలా?**
పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన నిబంధనలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, స్థానిక సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన లేకుండానే కొన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. అయితే పంచాయతీరాజ్ శాఖ తో ఎలాంటి సంబంధం లేని జిల్లా సహకార అధికారిని ఇన్చార్జిగా నియమించడంతోనే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.. దీనివల్ల క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది అయోమయానికి గురవుతున్నారని, చివరకు దాని ప్రభావం ప్రజలపై పడుతోందని పలువురు పేర్కొంటున్నారు. సొంత శాఖలోనే సమర్థత కలిగిన అధికారులు ఉన్నప్పటికీ డిపార్ట్మెంట్ తో సంబంధం లేని వారిని ఇన్చార్జిగా నియమించడంతోనే క్షేత్రస్థాయిలో చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని దీనితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలని కోరుతున్నారు

**అధికారమా.. బాధ్యతా?**
అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికి అప్పగించిన బాధ్యతే తప్ప, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే సాధనం కాదని ప్రజలు అంటున్నారు. జిల్లా స్థాయి అధికారిణిగా ప్రజల సమస్యలను వినడం, సంబంధిత అధికారులతో సమన్వయం చేయడం, నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవడం ఆమె బాధ్యత అని గుర్తు చేస్తున్నారు. అయితే ఇంచార్జ్ డీపీవో తీరులో జవాబుదారీతనం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ప్రయత్నించినా సరైన స్పందన లేకపోవడంతో అధికార యంత్రాంగంపై నమ్మకం దెబ్బతింటోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి.**
ఇంచార్జ్ డీపీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారిణికి పంచాయతీరాజ్ డిపార్టుమెంటుతో ఎలాంటి సంబంధం పనితీరుపై అనుభవం లేకపోవడంతో పదేపదే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆమె పనితీరుపై ఉన్నతాధికారులు సమగ్రంగా సమీక్ష నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, ఫిర్యాదులపై నిర్ణీత సమయంలో స్పందించేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారిణి పనితీరుపై వస్తున్న ఆరోపణలు, విమర్శలపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇంచార్జ్ డీపీవో పనితీరుపై సమీక్ష నిర్వహిస్తారా? లేక ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పట్టించుకోకుండా వదిలేస్తారా? అనేది వేచి చూడాల్సిందే.

### మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ

# అభివృద్ధి పనులు

## రూ.1,108 కోట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్, అక్టోబర్ 7:** మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధితో పాటు ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి కలిపి రూ. 1,108.27 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ మేరకు ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంచిరేవులలో ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధి పనులకు రూ. 948.65 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆలయ సముదాయంలో రాజగోపురాలు, యాగశాల, పుష్కరిణి తదితర నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి మరో రూ. 159.62 కోట్లు కేటాయించింది. 30 మీటర్లు.. 100 అడుగుల వెడల్పుతో ఆరు లేన్ల రోడ్డును నిర్మించనున్నారు. ఇస్తానా విల్లాస్ నుంచి కీర్తి వెస్ట్‌విండ్ విల్లాస్ వరకు సుమారు 2.50 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఈ ఆరు లేన్ల రహదారి గ్రేహౌండ్స్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రాంతాలకు అనుసంధానం కానుంది. అలాగే మూసీ రివర్‌ఫ్రంట్ రోడ్ నెట్‌వర్క్‌తో ఓంకారేశ్వర ఆలయ సముదాయానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించనున్నారు. మరో కీలక నిర్ణయం మూసీ ప్రాజెక్ట్‌లో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మంచిరేవుల కమిటీని ఏర్పాటు చేసింది. రూ. 700 కోట్ల ఆలయ ప్రాజెక్ట్‌కు టెక్నికల్ కమిటీ సాంకేతిక మార్గదర్శకత్వం అందించనుంది. డిజైన్లు, డీపీఆర్‌లు, రేట్లు, టెండర్లపై కమిటీకి కీలక బాధ్యతలు అప్పగించారు

# యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది..

**హైదరాబాద్, అక్టోబర్ 7:** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పీక్ డిమాండ్ 19, 892 మెగావాట్స్‌కు పెరిగిందని.. అయినా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అభినందించాల్సింది పోయి కొందరు అదే పనిగా విమర్శిస్తున్నారని.. అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్రతిష్ఠ పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదేళ్లు మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ఇలా మాట్లాడటం సరికాదని విమర్శించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోను ప్రైవేటుపరం చేస్తారని కొందరు రాస్తున్నారని.. దాన్ని మరికొందరు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ మీద ప్రేమ ఉంటే నష్టం చేసే ప్రచారం మానాలని హితవుపలికారు. విద్యుత్ సరఫరాపై ప్రతిపక్షాలు బురదజల్లి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. తమకు రాజకీయాల లబ్ధి కంటే రాష్ట్ర ప్రజల



ప్రయోజనాలు ముఖ్యమని స్పష్టం చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భారం పాపం ఎవరిదని భట్టి ప్రశ్నించారు. ఎక్కడైనా కోల్ లింకేజి చేసుకుని థర్మల్ పవర్ ప్లాంట్ పెడతారని.. సింగరేణి నుంచి కోల్ సరఫరా చేయిస్తామని చెప్పి యాదాద్రి ప్లాంట్ మొదలు పెట్టారని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కానీ దానికి కావాల్సిన +9 కోల్ సింగరేణి వద్ద లేదని అన్నారు. అయినా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రాజెక్ట్ మొదలు పెట్టారని ఆరోపించారు. యాదాద్రికి ప్రతి ఏటా 14 మిలియన్ టన్నుల కోల్ అవసరమని.. 7 మిలియన్ టన్నుల కోల్ సింగరేణి నుంచి సరఫరా చేస్తామని ఎంఓయూ చేశారని గుర్తుచేశారు. మరో 50శాతం కోల్ ఇంపోర్ట్ చేసుకుంటామని అన్నారని తెలిపారు.

### త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం బండి సంజయ్ నోట

# ఆసక్తికర మాటలు!



**హైదరాబాద్:** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ‘సేవా జ్యోతి’ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. ‘ఓట్ చోరీ, సీట్ చోరీ’ పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

గురువారం,
అక్టోబర్ 08 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# విద్యార్థుల ఆరోగ్యానికి అల్పాహారం ఎంతో కీలకం

- 6 కోట్లతో హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం పౌష్టికాహారం అందించే అల్పాహార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా అల్పాహారం అందించారు.విద్యార్థులు ఉదయం పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.పాఠశాలలోనే నాణ్యమైన అల్పాహారం అందించడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులపై భారం తగ్గుతుందన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దేందుకు రూ.6 కోట్లకు పైగా నిధులతో ప్రణాళిక రూపొందిస్తున్నట్లు నాగరాజు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఈవో ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, ఎంఈఓ శ్రీనివాస్, తహసిల్దార్ కిరణ్ కుమార్,ఎంపీడీవో సుమనవాణి,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు,66వ డివిజన్ అధ్యక్షుడు గోర్రె కిరణ్,కనుపర్తి కిరణ్,మండల అధ్యక్షుడు అశోక్, మహేందర్‌రెడ్డి,పుట్ట తిరుపతి, తిరుపతి,కుమారస్వామి,జోరుక పుల,బత్తుల స్వాతి,సురేందర్,నరసింహరాములు,వెంకటస్వామి, నన్నెపుశెట్టి స్వామి,మదన్‌గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జోన్-2 కార్మికులకు తాగునీటి కష్టాలకు చెక్

- సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో నూతన బోరువెల్ ఏర్పాటు



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని సింగరేణి జోన్-2 క్వార్టర్స్‌లో నివసిస్తున్న కార్మిక కుటుంబాల తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. కొంతకాలంగా నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యను గుర్తించిన సర్పంచ్ చిందం మహేష్, వార్డు సభ్యుల సహకారంతో నూతన బోరువెల్ ఏర్పాటు చేయించారు.కార్మిక కుటుంబాలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటమే లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. నూతన బోరు ఏర్పాటు కావడంతో జోన్-2 క్వార్టర్స్‌లోని కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ పరిధిలోని కార్మికుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని సర్పంచ్ చిందం మహేష్ పేర్కొన్నారు. బోరు ఏర్పాటులో సహకరించిన వార్డు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండలం ఎంపీడీవో సమ్మిరెడ్డి, కార్యదర్శి ప్రేమలత, ఉపసర్పంచ్ కావేటి మల్లేశ్వరి, 12వ వార్డు సభ్యుడు తాండ్ర ప్రశాంత్, 11వ వార్డు సభ్యురాలు అరుణతో పాటు వార్డు సభ్యులు మున్ని, వైష్ణవి, సప్న, రమాదేవి, చేతి సుధాకర్, సలపాల సదానందం, తన్నీరు ప్రదీప్, కుంట విజయ్‌కుమార్, కలువల రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు



**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**పోషణ మాసంలో భాగంగా సంత బజార్ సెంటర్‌లో బుధవారం ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం ఆధ్వర్యంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల ఎత్తు, బరువు పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే పోషకాహారం తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ముఖ్యంగా పండ్లు, ఆకుకూరలు, తాజా కూరగాయలు, ఇతర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు కూడా పోషకాహారంపై తగిన శ్రద్ధ వహించాలని సూచించారు.కార్యక్రమంలో సంత బజార్ సెంటర్‌కు చెందిన విమలాదేవి, బల్జిపేట సెంటర్‌కు చెందిన ఈశ్వరమ్మతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు. ఆర్‌బీఎస్‌కే బృందంలో డాక్టర్ అమూల్య, ఏఎన్ఎం పద్మ, ఫార్మసిస్ట్ మస్సాత్ పాల్గొన్నారు.

# వెలిశాలలో ఘనంగా 9వ పోషణ మాసం

## తల్లులకు పోషకాహారంపై అవగాహన



**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:**టేకుమట్ల మండలంలోని వెలిశాల సెక్టార్ వెలిశాల అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ మాధవి ఆధ్వర్యంలో 9వ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. 'మన అంగన్‌వాడీ.. మన బాధ్యత' అనే థీమ్‌తో గర్భిణులు, తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీ దశ నుంచే పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే ఒకపూట భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

ప్రతి నెల పిల్లల బరువులను పరిశీలించుకోవాలని, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సర్పంచ్ బొడ్డు తిరుపతి, ఉపసర్పంచ్ ఎండీ అఫ్జల్ సూచించారు.

కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం గిరిబాబు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు ఉమా దేవి, సునీత, స్వప్న, ఆశా కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

# త్రాగునీటి పనులకు కోటి రూపాయల నిధులు మంజూరు చేయాలి



**కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి:**కమలాపూర్ మండల కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీతో పాటు మండలంలోని 23 గ్రామాల్లో త్రాగునీటి పైప్‌లైన్లు, బోర్ మోటార్లు, సైడ్ కెనాల్స్ తదితర పనులకు రూ.కోటి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీరాణి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బజ్‌పాయ్‌కు వినతిపత్రం సమర్పించారు. మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ప్రతిపాదించిన సమస్యలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సూచన మేరకు నిధుల మంజూరుకు కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రణవ్ బాబు ఎల్లప్పుడూ ముందుంటారని ఝాన్సీరాణి పేర్కొన్నారు.

# పోషణ మాసంపై అవగాహన




**సైదాపూర్,(జోర్దార్ ప్రతినిధి)** వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎన్కేపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ హిమవర్షారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ రావిశెట్టి చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి కొండారెడ్డి, పీఎస్‌హెచ్ఎం శ్రీకాంతరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణులకు శ్రీమంతం నిర్వహించడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్త ఎర్రల శ్యామల, గర్భిణులు, బాలింతలు బతుకమ్మలతో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఆర్టీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో ఆర్టీసీ కార్మిక పరిషత్ ప్యానల్‌ను గెలిపించాలి

- టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మనీ రామ్ సింగ్.




**మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:**ఆర్టీసీలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టీఎన్టీయూసీ అనుబంధ కార్మిక పరిషత్‌,ను గెలిపించాలని రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి, మనీ రాంసింగ్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా మంచిర్యాల డిపో ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు, ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావాలంటే, కార్మికులు, ఉద్యోగులు కార్మిక పరిషత్ ప్యానల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం, కొత్త డిపోల ఏర్పాటు, మహిళా సిబ్బందికి మెరుగైన రక్షణ, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని, సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయించేందుకు ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకునేలా ఒత్తిడి తీసుకువస్తామని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తయ్యే వరకు కార్మిక పరిషత్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. వన్‌మెన్ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం, ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను తొలగించడం తమ ప్రధాన డిమాండ్లలో ఒకటని అన్నారు. టికెట్ల పంపిణీ విషయమై డ్రైవర్లపై అదనపు బాధ్యత, ఒత్తిడి లేకుండా సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించే అవకాశం కల్పిస్తామని,ఆర్టీసీ కార్మికుల, ఉద్యోగుల హక్కుల, సంస్థ పరిరక్షణ కోసం కార్మిక పరిషత్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

కార్మికుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, సంస్థ అభివృద్ధి కోసం కృషి చేసే కార్మిక పరిషత్ టైర్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ ప్రచార కార్యదర్శి బొల్లు మల్లయ్య, జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షులు ఓ. జీవరత్నం, ఆవుల సుధాకర్, గజ్జ దుర్గయ్య,ఎన్. పుల్లయ్య, డి. అంజయ్య, సీహెచ్. కిష్టయ్య, ఆర్. గంగాధర్ గౌడ్, ఎస్.కె. అజ్వర్ భాష, బి. సత్యనారాయణ, రామటెంకి హరి బాబు, తదితరులు పాల్గొన్నారు

# సెరికల్చర్ రైతులపై అటవీశాఖ అధికారుల దాడి ఆరోపణ

- రాజారం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి.



**మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం కొత్తపల్లి రాజారం గ్రామంలో పట్టు పురుగుల సాగు (సెరికల్చర్) రైతులను అటవీ భూముల్లోకి వెళ్ళకుండా అటవీ శాఖ అధికారులు గిరిజనులను అటవీ భూ ముల్లోకి వెళ్ళకుండా అడ్డుకోవడంతో బుధవా రం ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది.

ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు స్థానిక గిరిజన రైతు చింతం లక్ష్మయ్య పై దాడి చేశారని గిరిజన రైతులు ఆరోపించారు.

స్పృహతప్పి పడిపోయిన చింతం లస్మయ్య ను, వైద్య సహాయం అందించేందుకు చెన్నూరు ఆసుపత్రికి తరలించారు.

గత దశాబ్దాలుగా తాతల, తండ్రుల, నుండి సాగు చేసుకుంటున్న రైతులపై అటవీశాఖ అధికారులు దౌర్జన్యాలు చేయడంపై గిరిజన సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

గిరిజన రైతులపై దాడులు చేసిన అటవీ శాఖ అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, విధుల నుండి సస్పెండ్ చేసి, కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# గడువులోగా 4వ ప్యానెల్ పనులు పూర్తి చేయాలి

- భద్రతతో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి: డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు



**సింగరేణి జోర్దార్ ప్రతినిధి:**అడ్రియాల లాంగ్‌వాల్ గనిలో 4వ ప్యానెల్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. బుధవారం అడ్రియాల లాంగ్‌వాల్ గనిని సందర్శించిన ఆయన పనుల పురోగతిని సమీక్షించారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు 4వ ప్యానెల్ పనుల పురోగతి, గడువులోగా పూర్తి చేసేందుకు చేపడుతున్న చర్యలను డైరెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనులను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులను, సిబ్బందిని డైరెక్టర్ అభినందించారు.

4వ ప్యానెల్ తయారీ పనులపై అధికారులతో చర్చించిన డైరెక్టర్.. భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. లాంగ్‌వాల్ నుంచి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వెన్సర్ కంపెనీ చేపడుతున్న పనుల పురోగతిని కూడా సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జీఎం సుంకర మధుసూదన్, కార్పొరేట్ భూగర్భ గనుల విభాగం జీఎం కె. యాద య్య, ఎస్వోటుజీఎం బండి సత్యనారాయణ, ఏరియా ప్రాజెక్ట్ ఇంజినీర్ దూప్‌సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ బాల రాజు, మేనేజర్ పెంచలయ్య, వెన్సర్ కంపెనీ అధికారులు రాజన్న, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
గురువారం,
అక్టోబర్ 08 2026



# గోశాల, వేద పాఠశాలకు స్థలం కేటాయించాలి



● తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం గాయత్రీ మాతా ఆలయంతో పాటు గౌశాల,యాగశాల,వేద పాఠశాల కొరకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని, స్థానిక తహసీల్దార్ ఎల్, కృష,కు బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు వినతిపత్రం సమర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ, బ్రాహ్మణ కుటుంబాలు ఏవైనా కార్యక్రమాలు చేసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అన్ని కుల సంఘాలతో పాటు తమ సంఘానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై గతంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్కు, జిల్లా కలెక్టర్ కు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్కు, వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులు, అన్నీ రాజకీయ పార్టీల నాయకులు, సానుకూలంగా స్పందించి బ్రాహ్మణ సంఘానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విఎల్వి స్ శ్రీనివాస్ రావు, జగన్మోహనాచారి, రాంభట్ల హరీష్ శర్మ, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచుల చెక్ పవర్ రద్దు దారుణం

● రామచంద్రారెడ్డి



**జోగులాంబ గద్వాల్,(జోర్దార్ ప్రతినిధి)** ఉపసర్పంచులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి చెక్ పవర్ను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. రామచంద్రారెడ్డి ఆరోపించారు. ఉపసర్పంచులకు ఉన్న చెక్ పవర్ను జీవో ద్వారా రద్దు చేయడం దారుణమన్నారు.

రాజోలి మండలం మాన్దొడ్డి గ్రామ ఉపసర్పంచ్ భీమన్నకు ఎలాంటి నోటీసులు, సంజాయిషీ ఇవ్వకుండానే కలెక్టర్ ఆదేశాలతో డీపీఓ చెక్ పవర్ను రద్దు చేశారని ఆరోపించారు. గ్రామ సమస్యలపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించు కోలేదన్నారు. ఇతర పార్టీల ఉపసర్పంచులను కాంగ్రెస్లోకి తీసుకెళ్లేందుకు చెక్ పవర్ రద్దును ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించి కాంగ్రెస్?తర ఉపసర్పంచుల తరఫున పోరాడుతామని తెలిపారు.

కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి, కేకే రెడ్డి, బలిగేర శివారెడ్డి, కనికె శశికుమార్, నాగరాజు, ఉపసర్పంచ్ భీమన్న, గోపాలకృష్ణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వరి సంస్థ నిర్వహించే ప్రార్థనల వేదికను వేరే చోటుకు తరలించాలి

● ఏసీపీ.కి డిపిఓ కు, ఫిర్యాదు చేసిన పెద్దనపల్లి సర్పంచ్.



**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**ప్రతి సంవత్సరం 50 రోజుల ప్రార్థనల అనంతరం భారీగా లక్షలాది మంది భక్తులతో నిర్వహించే కల్వరి ప్రార్థనల వేదికను వేరే చోటుకు మార్చాలని, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ కు, జిల్లా పంచాయతీ అధికారికి, పెద్దనపల్లి గ్రామ సర్పంచ్ కాల్వల శరత్ కుమార్ ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కల్వరి చర్చి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే భారీ ప్రార్థనల సమావేశాల వేదికను వేరే చోటుకు మార్చాలని, గ్రామ ప్రజల నుండి వచ్చిన విజ్ఞపుల మేరకు గ్రామపంచాయతీ సభ్యుల విజ్ఞప్తి మేరకు సమావేశంలో నిర్ణయం తీసుకొని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ భారీ సమావేశాల ఫలితంగా లక్షలాదిమంది జనాలు తరలిరావడం, తాత్కాలిక వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడం, కార్యక్రమం ముగిసిన అనంతరం భారీగా పేరుకుపోతున్న ప్లాస్టిక్, ఇతర చెత్తను సేకరించడం పంచాయతీకి సవాలుగా మారిందని, రోజుల తరబడి తీవ్ర దుర్గంధం ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.వచ్చే ప్రజలకు చర్చి యాజమాన్యం తగినన్ని తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడంతో బహిరంగ మలవిసర్జన జరిగి గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని సభా వేదికను నిర్వాహకులు వేరే చోటుకు మార్చే విధంగా నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పత్తి తూకంలో తేడా రైతుల ఆందోళన

● 14 క్వింటాళ్ల పత్తిని 12 క్వింటాళ్లుగా చూపించారని ఆరోపణ



**జోగులాంబ గద్వాల్,(జోర్దార్ ప్రతినిధి):** శాంతినగర్లోని జమ్మలమడుగు వీధిలో పత్తి తూకంలో తేడా జరిగిందంటూ రైతులు ఆందోళనకు దిగారు. సుమారు 14 క్వింటాళ్ల పత్తి ఉండగా డిజిటల్ కాంటాపై 12 క్వింటాళ్లుగా నమోదైందని రైతులు ఆరోపించారు. దీంతో వ్యాపారులతో వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్తత నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అనుమానాస్పద డిజిటల్ కాంటాతో పాటు పత్తి లోడుతో ఉన్న లారీని పోలీస్స్టేషన్కు తరలించారు. తూకంలో వాస్తవాలను తేల్చేందుకు కాంటాను సాంకేతికంగా పరిశీలించి, కొనుగోలు రికార్డులను తనిఖీ చేయాలని రైతులు కోరారు. ఆదోని ప్రాంతానికి చెందిన వ్యాపారులు కొనుగోలు చేయగా, వడ్డేపల్లికి చెందిన కే. భీముడు బ్రోకర్గా వ్యవహరించినట్లు రైతులు తెలిపారు. పోలీసులు విచారణ చేపట్టారు.

# పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలి

● సిలబస్, పరీక్షా సరళిపై పూర్తి అవగాహన అవసరం

● రోజుకు 6 నుంచి 8 గంటలు క్రమం తప్పకుండా చదవాలి: విశ్రాంత సహాయ ఆచార్యులు డాక్టర్ వంగల శ్రీనివాస్




**(జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి)**పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్ ప్రారంభించాలని విశ్రాంత సహాయ ఆచార్యులు డాక్టర్ వంగల శ్రీనివాస్ సూచించారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత విభాగం ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ అధ్యక్షతన పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వంగల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏదైనా పోటీ పరీక్షకు సిద్ధమయ్యే ముందు సంబంధిత సిలబస్, పరీక్షా విధానం, ప్రశ్నల సరళిపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని సూచించారు.

పోటీ పరీక్షల్లో విజయం సాధించడంలో అర్థమెటిక్, రీజనింగ్ కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదువుతూ, రోజుకు 6 నుంచి 8 గంటల పాటు క్రమం తప్పకుండా ప్రిపరేషన్ కొనసాగించే అలవాటును విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీ విద్యతోనే సరిపెట్టుకోకుండా ఉద్యోగ నియామక పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. సమయపాలన, నిరంతర సాధన, సరైన ప్రణాళికతో పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. రాజేంద్రం, గణిత శాస్త్ర అధ్యాపకులు లోఖండే రవీందర్, డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్,

కిరణ్ కుమార్, డాక్టర్ రవి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజ్కుమార్, మమత, డాక్టర్ సుష్మ, డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ స్వప్న, ప్రశాంత్, అరుణ్ రాజ్, శ్రీకాంత్తో పాటు విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆస్తిని కాపాడటంలో ఎస్ అండ్ పీసీ ఎంటీఎఫ్ సిబ్బంది సేవలు అభినందనీయం



● జీఎం ఎన్. రాధాకృష్ణ.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**సింగరేణి సంస్థ ఆస్తులను రక్షించడంలో ఎస్ అండ్ పీసీ సెక్యూరిటీ విభాగం, మొబైల్ ట్రాన్స్ పోర్ట్ ఫోర్స్( ఏంటీఎఫ్) సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ఎంతో అభినందనీయమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, అన్నారు.

బుధవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాట్లాడుతూ, ఉదయం 5 గంటల ప్రాంతంలో ఏరియాలోని మంజునాథ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న సోలార్ ప్లాంట్ సమీపంలో ఎం టీ ఎఫ్ సిబ్బందికి అనుమానాస్పదంగా వ్యాన్ కనిపించగా అనుమానంతో సిబ్బంది ఆ వాహనాన్ని తనిఖీ చేయగా, సింగరేణికి చెందిన రెండు ఖరీదైన కరెంట్ మోటార్లను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి మోటార్లను, వ్యాన్ను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని సెక్యూరిటీ కార్యాలయంలో అప్పగించారనీ,

సకాలంలో స్పందించి సింగరేణి సొత్తును కాపాడిన సెక్యూరిటీ సిబ్బందిని జిఎం రాధాకృష్ణ, ప్రత్యేకంగా అభినందించి, వారిని శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు.

సింగరేణి సంస్థ మన ఆస్తనీ, సంస్థ సొత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందనీ, సెక్యూరిటీ విభాగం ఉద్యోగులు అహర్నిశలు కష్టపడి సంస్థ ఆస్తులను కాపాడుతుండటం శుభపరిణామమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి చోరీలను అరికట్టినప్పుడే సంస్థ నష్టాల బారిన పడకుండా, లాభాల బాటలో పయనిస్తుందనీ, సంస్థ పురోగతి సాధిస్తేనే కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందనీ, భవిష్యత్తులో అప్రమత్తంగా ఉంటూ సంస్థ ఆస్తులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలనీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం జి.ఎల్. ప్రసాద్, డిజిఎం (పర్సనల్) అశోక్, ఏరియా సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు వరం నూతన రహదారి



● జీలకుంటలో రూ.2.05 కోట్లతో బీటీ రోడ్డు

● ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ రాగిడి మంగ

**ఓదెల జోర్దార్ విలేఖరి:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామ రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి సౌకర్యం ఎట్టకేలకు అందుబాటులోకి రానుంది. గ్రామంలోని చెరువు కట్ట నుంచి జగ్గయ్యపల్లి వరకు వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన దారి లేక రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు విజయ రమణారావు చొరవ తీసుకున్నారు. దీంతో రూ.2.05 కోట్ల నిధులతో 1.65 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

వ్యవసాయ భూములకు వెళ్లే దారి సక్రమంగా లేకపోవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత కష్టంగా మారేది. ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ వాహనాలను పొలాల వద్దకు తీసుకెళ్లడం కూడా ఇబ్బందిగా ఉండేది. ఈ నేపథ్యంలో చెరువు కట్టపై నిర్మిస్తున్న బీటీ రోడ్డు రైతుల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యకు రూ.2.05 కోట్ల నిధులు మంజూరు చేయించి రహదారి నిర్మాణానికి మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ రైతుల చిరకాల వాంఛ నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందని సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ రైతుల ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను గుర్తించి నిధులు మంజూరు చేయించారని తెలిపారు.

చెరువు కట్ట నుంచి జగ్గయ్యపల్లి వరకు బీటీ రోడ్డు పూర్తయితే రైతులకు వ్యవసాయ భూములకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు.

గ్రామ అభివృద్ధి, రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిమ్మారెడ్డిగూడలో హర్ ఘర్ జల్



● ఇంటింటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపు

**చేవెళ్ల,(జోర్దార్ ప్రతినిధి):**షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ గుత్తి చెన్నయ్య ఆధ్వర్యంలో హర్ ఘర్ జల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

వర్షపు నీటిని వృథా చేయకుండా భూగర్భ జలాల పెంపునకు వినియోగించుకోవాలని గ్రామ కార్యదర్శి సూచించారు. నీటి వనరుల సంరక్షణకు ప్రజలు బాధ్యతగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళాశాలలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే'



**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిది:** శాంతినగర్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'ఫ్రెషర్స్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. కె. రాము ఒబులేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, సీనియర్, నూతన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.

# చలివాగు, మానేరు నుంచి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి



● టేకుమట్ల మండల ప్రజల అవసరాలకే ఇసుక అందించాలి

● తహసీల్దార్కు బీఆర్ఎస్ మండల నాయకుల వినతి

**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:**టేకుమట్ల మండల పరిధిలోని చలివాగు, మానేరు వాగుల నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు, ఇతర మండలాలు, జిల్లాలకు కొనసాగుతున్న ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని బీఆర్ఎస్ టేకుమట్ల మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ను కలిసి వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని వాగుల నుంచి లభించే ఇసుకను ముందుగా స్థానిక ప్రజల అవసరాలకు మాత్రమే అందుబాటులో ఉంచాలని నాయకులు కోరారు. టేకుమట్ల నుంచి ఇతర మండలాలు, జిల్లాలకు అక్రమంగా ఇసుక తరలించకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాగుల్లో ఇసుకను అధికంగా తొలగించడం వల్ల భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి కాలంలో బోర్లు, బావుల్లో నీటి లభ్యత తగ్గి, పంటలకు నీటి కొరత ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. నీటి వనరుల పరిరక్షణకు ఇసుక తవ్వకాలపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఇసుక తవ్వకాలు, రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల ముఖ్య నాయకులు బందెల నరేష్, పింగిలి వెంకటేశ్వర రెడ్డి, టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ నిమ్మల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం



**వికారాబాద్,(జోర్దార్ పేపర్ ప్రతినిధి)**ధారూర్ మండలంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ చేసిన వ్యాఖ్యలను మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను 'దొర' అని సంబోధించడం ఆనంద్ అహంకారానికి నిదర్శనమన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలతో ప్రజలకు మేలు చేస్తోందన్నారు. ఈ అభివృద్ధిని ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఇకపై స్పీకర్‌పై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని సుధాకర్ రెడ్డి హెచ్చరించారు.

# అంకుగూడలో ఉచిత పశువైద్య శిబిరం



**చేవెళ్ల,(జోర్దార్ న్యూస్):**షాబాద్ మండలం హైతాబాద్ గ్రామపంచాయతీ పరిధిలోని అంకుగూడలో రాష్ట్ర పశు ఘన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. రేగడిదోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న ఆధ్వర్యంలో 20 పశువులకు సుడి పరీక్షలు నిర్వహించగా, 5 పశువులకు కృత్రిమ గర్భధారణ చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ యాదయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పశుపోషకులు పాల్గొన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, మెరుగైన పశుపోషణపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా

## కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా పెంచి ఇవ్వాలి



- **కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకుల డిమాండ్.**

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**సింగరేణి సంస్థలోపని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత సంవత్సరం చెల్లించినట్లు లాభాల వాటాను 5వేలు గా కాకుండా, పెరిగిన ధరలకు అనుగుణంగా పర్మినెంట్ కార్మికులతో పాటు, కాంట్రాక్టు కార్మికులకు సైతం లాభాలవాట చెల్లించాలని, బెల్లంపల్లి పట్టణ విప్లవ కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.
బుధవారం వారు మాట్లాడుతూ, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం, కుటుంబ అవసరాలను పరిగణనలోకి తీసుకుని లాభాల వాటాను పెంచి చెల్లించాలని, గత సంవత్సరం 5 వేల రూపాయలు చెల్లించారనీ, ఈ ఏడాది ప్రతి వస్తువుకు ధరలు పెరిగాయనీ, రవాణా చార్జీల కార్మికుల కుటుంబాల ఖర్చులు సైతం పెరిగాయనీ, ఈ పరిస్థితుల్లో 5 వేల రూపాయలను చెల్లించడం సమంజసం కాదనీ, లాభాల్లో పెరుగుదల, పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా కాంట్రాక్టు కార్మికుల లాభాల వాటాను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీ. మణి రామ్ సింగ్, అంబాల మహేందర్,ఎం. పోషమల్లు, కాంట్రాక్ట్ కార్మికులు, లక్ష్మి, కృష్ణవేణి, రాధా, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 11 నుంచి

## భద్రకాళీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:** రామగిరి మండలం సెంటినరీ కాలనీ సమీపంలోని సింగరేణి ఆర్జీ-3 ఓసీ-1 ఫేజ్-2 ఆవరణలో ఉన్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో అక్టోబర్ 11 నుంచి 21వ తేదీ వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల విజయసారథి తెలిపారు. తెలంగాణలోనే రెండవ భద్రకాళీ ఆలయంగా పేరొందిన ఈ దేవస్థానంలో 11 రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి.
ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి వివిధ రూపాల్లో విశేష అలంకరణలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, నిత్య పూజలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణంలో చండీ హోమం, లలితా సహస్రనామ పారాయణాలు శాస్త్రోక్తంగా నిర్వహించడంతో పాటు నాగదేవత మంటపాల వద్ద ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
ఆలయ కమిటీ నిర్వాహకుల సహకారంతో నిర్వహిస్తున్న ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ప్రతిరోజూ ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి పూజల్లో పాల్గొని కృపాకటాక్షాలు పొందాలని డాక్టర్ సముద్రాల విజయసారథి పిలుపునిచ్చారు.

# "ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో

# వన్య ప్రాణుల సంరక్షణ పై అవగాహన సదస్సు




**(జోర్దార్ ప్రతినిధి- మంచిర్యాల)**జాతీయ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల సందర్భంగా ప్రకృతి మిత్ర తెలంగాణ ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని జాతీయస ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన ముదిగుంట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో.."వన్య ప్రాణుల సంరక్షణ..మానవ బాధ్యత" అనే అంశం ముదిగుంట పరిసర గ్రామ ప్రజలకు అటవీ శాఖ, పోలీ వివిధ అధికారులతో కలిసి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ప్రకృతిమిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకుడు రాష్ట్ర ప్రభుత్వ "వాల్టా" చట్టం పర్యావరణ వేత్త గుండేటి యోగేశ్వర్, జైపూర్ తాసిల్దార్ వనజా రెడ్డి ఎం పీ డీ.వో సీపతి బాబురావు, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారులు అజహర్ అబ్దుల్, సంతోష్ కుమార్ మాట్లాడుతూ అడవుల తోనే మానవ మనుగడ ఉంటుందని వర్షాలు కురుస్తాయని అడవులు నరికి వన్య ప్రాణులకు రక్షణ ఉండదని సూచించారు.. బజార్ కు బట్ట సంచుతున్న వెళ్లాలన్నారు, భారత రాజ్యాంగం 51ఎ/+ ప్రకారం ప్రకృతి రక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని సూచించారు.
ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న "ఎలినినో"లాంటి వాతావరణ మార్పులకు అకాల ఎండల కష్టాలకు కారణం పచ్చదనం లేకపోవడం, అడవుల నరికివేత, అన్ని జీవుల వేట అడవి నిప్పు ఇలాంటి కారణాలు అన్నారు. అడవులను తల్లిలాగా పన్ను జీవులను కుటుంబ సభ్యులుగా గౌరవించాలన్నారు. అడవులను వన జీవులు రక్షించే బాధ్యత గ్రామ ప్రజలపై ఆధారపడి ఉందని అన్నారు.
జాతీయ ఉత్తమ గ్రామ ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ముదిగుంట, మిట్టపల్లి, కాన్కూర్ గ్రామాల్లో అడవుల్లో, వన్యప్రాణి సంరక్షణ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.
అనంతరం వివిధ ప్రకృతి సిద్ధ పదార్థాలు ఏర్పాటుచేసిన చేసిన వస్తువులను ప్రదర్శన తిలకించారు. అడవి అంతా కలియ తిరిగారు అడవిలో హాయిగా గడిపారు.
అడవిలో ప్రకాష్ ప్రదర్శిస్తూ వన్య జీవులు రక్షణ..భావితరాలకు రక్షణ....అడవులతోనే మనం.. లేకుంటే మరణం... పులి అడవి కోసం ..అడవి పులి కోసం....వన్య ప్రాణుల రక్షణ మనందరి బాధ్యత....అడవికి నిప్పు భవితకు ముప్పు.. అడవుల్లో ప్లాస్టిక్ వినియోగం మారుదాం..అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
అనంతరం ప్రకృతిమిత్ర వ్యవస్థాపకులు గుండేటి యోగేశ్వర్ సర్పంచ్ వివిధ అధికారులతో కలిసి వన్ అన్ని ప్రాణి సంరక్షణపై సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.
అనంతరం గ్రామ సర్పంచులకు సన్మానం చేసే అభినందించారు.
ఈ కార్యక్రమంలో ప్రకృతిమిత్ర సాహితీ విభాగం బాధ్యులు ప్రముఖ కవి గోపగాని రవీందర్. మిట్టపల్లి కాన్పూర్ సర్పంచులు, ఉప సర్పంచులు మాజీ సర్పంచులు, ఫారెస్ట్ అధికారులు కామెర మనోహర్, పోడేటి సురేష్, రామా గౌడ్ వెంకటేశ్వర గౌడ్, పత్తి సంధ్యా రాణి, పెద్ది రాజు,మహిళా సమాఖ్య విజయ, సి.సి ఆరనక్క రాజన్న, పరిసర ప్రాంత గ్రామ ప్రజలు మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆర్డీఓ జలకుమారి నాయక్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట,(జోర్దార్ ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన హుజురాబాద్ ఆర్డీఓ జలకుమారి నాయక్‌కు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆమె మున్సిపల్ కార్యాలయంలోని రికార్డులు, పరిపాలనా వ్యవహారాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జునస్వామి, ఎంఆర్ఓ సుధాకర్, కౌన్సిలర్లు, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి

# ప్రత్యేక సమావేశం

- **జమ్మికుంటలో ఈ నెల 9న వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక**
- **ఇల్లంతకుంట, వీణవంక, జమ్మికుంట మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**(జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి)**విద్యుత్ వినియోగదారుల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక వరంగల్ ప్రథమ విభాగం చైర్‌పర్సన్ కె. మాధవరావు తెలిపారు.
ఇల్లంతకుంట, వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారుల కోసం ఈ నెల 9వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జమ్మికుంట గ్రామీణ విద్యుత్ విభాగం కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జమ్మికుంట పట్టణం, ఇల్లంతకుంట, వీణవంక, చల్లూరు, తనుగుల, జమ్మికుంట గ్రామీణ విద్యుత్ విభాగాల పరిధిలోని వినియోగదారులు తమ సమస్యలను నేరుగా ఫిర్యాదుల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావచ్చన్నారు.
విద్యుత్ బిల్లులు, విద్యుత్ కొలత పరికరాలు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, కొత్త విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ సేవలకు సంబంధించిన ఇతర సమస్యలు ఉన్నవారు సమావేశానికి హాజరై తమ ఫిర్యాదులను అందజేయాలని సూచించారు. ఫిర్యాదులకు సంబంధించిన వివరాలు, అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని కోరారు.
అదేవిధంగా ఇల్లంతకుంట, వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలోని గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమ పరిధిలోని ప్రజలకు ఈ సమావేశం గురించి తెలియజేసి, సమస్యలు ఉన్న విద్యుత్ వినియోగదారులు హాజరయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
గ్రామాల్లో నెలకొన్న సామూహిక విద్యుత్ సమస్యలను కూడా ఈ సమావేశం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సహకరించాలని కోరారు.
విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సమావేశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ కె. మాధవరావు కోరారు.

# ఓటు హక్కును కాపాడేందుకు

# కాంగ్రెస్ పోరాటం

- **సందమల్ల బాబు**



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**ఓటరు జాబితాల సవరణ పేరుతో ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు కలిగే పరిస్థితులు తలెత్తితే చూస్తూ ఊరుకోబోమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సం దమల్ల బాబు అన్నారు. ఓటర్ల హక్కులపై ప్రశ్నిస్తూ నిరసన వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో పాటు ఇండియా కూటమి ఎంపీల అరెస్టును ఆయన ఖండించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే హక్కు అని, ఓటరు జాబితాలపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న సందేహాలకు ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు స్పష్టత ఇవ్వాలని, ఆయన పదవికి రాజీనామా చేయాలని బాబు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కల్పించేలా ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు.
ఓటు హక్కు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.
కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుబాసి బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తిని రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# విద్యోదయలో అంగరంగ వైభవంగా ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలు



**(జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని విద్యోదయ విద్యాసంస్థల హాస్టల్ ప్రాంగణంలో ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ యేబూషి ఆర్యన్ కౌశిక్, మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి జ్యోతి, విద్యా విభాగం డైరెక్టర్ శ్రీమతి యేబూషి మహాలక్ష్మి సమక్షంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక నైవేద్యాలను సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. అనంతరం తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పాటలు, డప్పు వాయిద్యాలు, నృత్యాలతో విద్యార్థినులు, విద్యార్థులు, ఉపాధ్యాయినులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ విద్యార్థులు సందడి చేయడంతో హాస్టల్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వాటి ప్రాధాన్యాన్ని తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ యేబూషి ఆర్యన్ కౌశిక్, మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి జ్యోతి, విద్యా విభాగం డైరెక్టర్ శ్రీమతి యేబూషి మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెద్దపల్లి మాజీ సంక్షేమ శాఖాధికారిపై వరంగల్ ఆర్ జె డి సమగ్ర విచారణ

- **అవినీతి, నిధుల దుర్వినియోగం, నియామకాల్లో అక్రమాలపై సమగ్ర విచారణకు ఫిర్యాదుదారు డిమాండ్**

**(పెద్దపల్లి, జోర్దార్ ప్రతినిధి:)** పెద్దపల్లి జిల్లా మహిళా సిస్ సంక్షేమ శాఖలో గత ఏప్రిల్ నెలలో జరిగిన భారీ అవినీతి అక్రమాలపై సామాజిక కార్యకర్త పుట్టాముకేష్ చేసిన ఫిర్యాదు మేరకు వరంగల్ ఆర్జేడి కృష్ణవేణి పెద్దపల్లిలో విచారణ జరిపారు ఈ విచారణ సందర్భంగా మాజీ జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు చేసిన అనేక అవినీతి అక్రమాలపై ఫిర్యాదుదారుడు ముఖేష్ రాతపూర్వకంగా ఆధారాలు అందజేశారు.
పెద్దపల్లి జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో 2024-25, 2025-26 ఆడిట్ సందర్భంగా పలు అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని చెప్పారు.
ఈ మేరకు సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ చేపట్టి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.
2024-25, 2025-26 ఆడిట్ సమయంలో జరిగిన పలు అవకతవకలను కప్పిపుచ్చేందుకు ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు సమర్పించి ఆడిట్ బృందాన్ని తప్పుదారి పట్టించారని ఆరోపించారు.

అప్పటి పెద్దపల్లి జిల్లా సంక్షేమశాఖాధికారి పి. వేణుగోపాల్‌రావుపై పలు ఆరోపణలు చేశారు.
రామగుండం ఎస్సీ ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనుల కోసం వచ్చిన రూ.15 లక్షల నిధులకు సంబంధించి అవకతవకలు జరిగాయని, అలాగే ఫైల్ నంబర్ ఎ/114/సిపిఎస్/2024 ద్వారా రూ.8 లక్షలు డ్రా చేసి సొంత అవసరాలకు వినియోగించుకున్నారని ఫిర్యాదులో ఆరోపించారు.

**అర్హత లేని వ్యక్తికి విధులు అప్పగించారంటూ ఆరోపణ**

మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా వాసి ప్రవీణ్ అనే వ్యక్తిని బాలల సంరక్షణ విభాగంలో సిబ్బందిగా వినియోగించి, అతని జీతభత్యాలను సంబంధిత సంక్షేమశాఖాధికారి స్వయంగా తీసుకున్నారని ఫిర్యాదుదారు ఆరోపించారు.

**టెండర్లు, నియామకాల్లో అక్రమాలపై ఆరోపణలు**

2024-25 టెండర్లలో పెద్దపల్లి, రామగుండం, మంథని ప్రాంతాల్లో కందిపప్పు టెండర్లను తక్కువ కోట్ చేసిన వారికి ఇవ్వకుండా ఎక్కువ కోట్ చేసిన వారికి కేటాయించి పెద్ద మొత్తంలో లంచాలు తీసుకున్నారని ఆరోపించారు.
గా
అలాగే 2025 నవంబర్ 20, డిసెంబర్ 5 తేదీల్లో జారీ చేసిన ప్రకటనల ద్వారా పెద్దపల్లిలోని ఐసీపీఎస్, బాలల సంక్షేమ హోమ్, డీహెచ్ఈడబ్ల్యూ, సఖీ, వన్‌స్టాప్ సెంటర్, మల్టీ సర్వీస్, ఓల్డేజ్ హోమ్ తదితర కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 16 పోస్టుల కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో కూడా అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.
వరంగల్లో ఆర్జెడి తన విచారణ నివేదికను త్వరలో స్టేట్ డైరెక్టర్ కు అప్పగిస్తామని తెలిపారు అవినీతి తేలుతుందా అవినీతిని అంతం చేస్తారా ఆపేస్తారో చూడాలి

# యూరియా కేటాయింపులకు లంచం 'సమర్పణ' తప్పదా?

- హాకా, డీసీఎంఎస్ సెంటర్ల నుంచి ఒక్కో లోడ్‌కు రూ.3 వేల నుంచి రూ.5 వేల
- ఆసిఫాబాద్‌లో ఫోన్‌పే ద్వారా రూ.2-3 వేల వరకు వసూళ్లు..
- ఉమ్మడి ఆదిలాబాద్ లో యూరియా కోసం లంచాలకు డిమాండ్ చేస్తున్న అధికారులు




**(జోర్దార్ ఆదిలాబాద్ ప్రతినిధి)ఉమ్మడి ఆదిలాబాద్:** యూరియా కేటాయింపుల వ్యవహారంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లంచాల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. హాకా, డీసీఎంఎస్ సెంటర్ల నిర్వాహకుల నుంచి ఒక్కో లోడ్‌కు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూరియా కేటాయింపుల కోసం 'సమర్పణ' చేయాల్సి వస్తోందని నిర్వాహకులు వాపోతున్నారు.

**ఇండెంట్ దగ్గరే అసలు వ్యవహారం?**

యూరియా అవసరమైన డీలర్ మండల వ్యవసాయ అధికారికి ఇండెంట్ సమర్పిస్తే, జిల్లా అధికారుల సమన్వయంతో మార్క్‌ఫెడ్ ద్వారా ఏజెన్సీల నుంచి సెంటర్లకు సరఫరా జరుగుతుంది. అయితే ఇండెంట్, కేటాయింపు దశల్లోనే అదనపు మొత్తాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఆసిఫాబాద్ జిల్లాలో జిల్లా స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తూ పలు మండలాలకు ఇన్‌చార్జ్‌గా ఉన్న ఓ అధికారి, అలాగే డివిజన్ స్థాయి ఏ.డీ.ఏ.పై డీలర్లు ఆరోపణలు చేస్తున్నారు. రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఫోన్‌పే ద్వారా చెల్లింపులు చేయిస్తున్నారని, కొన్నిసార్లు అధికారుల కుటుంబ సభ్యుల నంబర్లకు కూడా నగదు బదిలీ చేయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మంచిర్యాల జిల్లాలో ఓ డివిజన్ పరిధిలో అధికారి నేరుగా ఫోన్ పై లోన్ తీసుకున్నట్లు ఇటీవలే లావాదేవీల వివరాలు వెలుగు చూసినట్లు తెలుస్తోంది.ఆసిఫాబాద్ జిల్లాలో ఒక మండలంలో వసూళ్లకు ఒక సెంటర్ నిర్వాహకుడికే అ పని అప్పగించి లంచాలకు ఎగబడ్డారు..

**రవాణా ఖర్చుతో సెంటర్లపై భారం**

గతంలో మంచిర్యాల నుంచి ఆసిఫాబాద్‌కు యూరియా తరలింపునకు ఒక్కో లోడ్‌కు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చయ్యేదని నిర్వాహకులు చెబుతున్నారు.

ప్రస్తుతం ఆదిలాబాద్ నుంచి సరఫరా కారణంగా ఒక్కో సెంటర్‌కు సుమారు రూ.10 వేల వరకు అదనపు రవాణా భారం పడుతోందని వాపోతున్నారు.పరిమిత మార్జిన్‌తో నిర్వహిస్తున్న సెంటర్లకు ఈ అదనపు ఖర్చులు భారంగా మారుతు న్నాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

**ఫిర్యాదుకు వెనుకడుగు**

వసూళ్లపై ఫిర్యాదు చేస్తే తమపై నిఘా పెట్టి ఇబ్బందులకు గురిచేస్తారనే భయంతో బహిరంగంగా మాట్లాడలేకపోతున్నామని కొందరు డీలర్లు చెబుతున్నారు.

**విచారణకు రైతు సంఘాల డిమాండ్**

యూరియా ఇండెంట్, కేటాయింపులు, ఫోన్‌పే లావాదేవీలు, రవాణా ఖర్చులపై సమగ్ర విచారణ చేపట్టాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆరోపణల్లో వాస్తవాలను తేల్చి, నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.

# వ్యవసాయ కమిషనరేట్‌లో 'డిజిటల్ నిరక్షరాస్యత'..?!

- 20 కంటే తక్కువ నమోదుల జాబితాలో తప్పుల తడకలు.. ఏఈఓల అభ్యంతరాలు
- రైతు గుర్తింపు కార్డుల నమోదులో క్షేత్రస్థాయిలో దూకుడు.. రిపోర్టుల్లోనే గందరగోళం!

**జోర్దార్ హైదరాబాద్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్ హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును వేగవంతం చేసేందుకు ప్రత్యేక శిబిరాలు, క్యాంపెయిన్లు కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఏఈఓలు రైతులను కలుస్తూ రైతు వివరాల డిజిటల్ అనుసంధానం, రైతు గుర్తింపు కార్డుల నమోదులో నిమగ్నమవుతున్నారు.

అయితే 20 కంటే తక్కువ రిజిస్ట్రేషన్లు చేసిన ఏఈఓల పేర్లతో రూపొందించిన జిల్లాల వారీ జాబితా ఇప్పుడు చర్చనీయాం శంగా మారింది.

**పేర్లు ఒకచోట.. పనిచేసేది మరోచోటా?**

జాబితాలో కొందరు ఏఈఓల పేర్లు, జిల్లా-మండల వివరాలు, ఉద్యోగ ఐడీలు, ఫోన్ నంబర్లు, రిజిస్ట్రేషన్ల సంఖ్యల్లో తేడాలు ఉన్నట్లు సిబ్బంది పేర్కొంటున్నారు. ఒక జిల్లాకు చెందిన అధికారిని మరో జిల్లాకు, ఒక మండలానికి చెందిన ఏఈఓను మరో మండలానికి చెందిన వ్యక్తిగా చూపించడంతో పాటు, తాము వాస్తవంగా చేసిన నమోదుల కంటే తక్కువ సంఖ్యలు జాబితాలో నమోదయ్యాయని పలువురు ఏఈఓలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

**క్షేత్రంలో పని.. నివేదికల్లో తక్కువ లెక్కలు?**

ఒకవైపు ఏఈఓలు రైతుల వద్దకు వెళ్లి వివరాలను డిజిటల్‌గా నమోదు చేస్తూ లక్ష్యాల సాధనకు శ్రమిస్తుంటే.. మరోవైపు వారి పనితీరును ప్రతిబింబించాల్సిన అధికారిక నివేదికల్లోనే తేడాలు కనిపిస్తున్నాయనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. "పనిచేసినప్పటికీ తక్కువ నమోదులు చేసిన వారి జాబితాలో మా పేర్లు ఎలా వచ్చాయి?" అంటూ పలువురు ఏఈఓలు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది.



Farmer Registry AEO Registrations Report From 22-09-2026 to 6-10-2026

| S. no | District_name | Mandal | AEO -Name | user_name | user_mobile_number | No of Registrations |
|---|---|---|---|---|---|---|
| 1 | Adilabad | Bazarhatnoor | Ryakamcherla Naveen Kumar | EOA_REV_2_T_4470 | 9281065921 | 1 |
| 2 | Adilabad | Tamsi | Arka Jayasri | EOA_REV_6_T_6221 | 9014208624 | 1 |
| 3 | Adilabad | Tamsi | Shaik Amiroddin | EOA_REV_3_T_4305 | 9014208735 | 1 |
| 4 | Adilabad | Narnoor | Shaik Shaizan Arfath | EOA_REV_3_T_4312 | 9014208676 | 2 |
| 5 | Adilabad | Talamadugu | Soma Spoorthi | EOA_REV_8_T_4309 | 9014208745 | 2 |
| 6 | Adilabad | Narnoor | Gaikwad Naresh | EOA_REV_2_T_4312 | 9014208681 | 3 |
| 7 | Adilabad | Adilabad Rural | Adinaveni Naresh | EOA_REV_3_T_6221 | 9014208618 | 5 |
| 8 | Adilabad | Bela | Gitthe Krishnaveni | EOA_REV_5_T_4308 | 9014208671 | 6 |
| 9 | Adilabad | Ichoda | Pettla Sairam | EOA_REV_7_T_4322 | 9014208715 | 6 |
| 10 | Adilabad | Bela | Mohammed Umar | EOA_REV_4_T_4308 | 9014208657 | 7 |
| 11 | Adilabad | Bazarhatnoor | Kinnerla Bhojanna | EOA_REV_6_T_4323 | 9014208703 | 9 |
| 12 | Adilabad | Ichoda | Gaddala Laxmi | EOA_REV_5_T_4322 | 9014208724 | 10 |
| 13 | Adilabad | Narnoor | Jada Devender | EOA_REV_4_T_4312 | 9014208672 | 10 |
| 14 | Adilabad | Sirikonda | BANDARI DEEPAK | EOA_REV_4_T_6224 | 9014208725 | 10 |
| 15 | Adilabad | Tamsi | Eagala Shiva Prasad | EOA_REV_4_T_4305 | 9014208737 | 10 |
| 16 | Adilabad | Utnoor | Boduka Mahesh | EOA_REV_6_T_4321 | 9014208760 | 11 |
| 17 | Adilabad | Inderavelly | Golley Latha Bharathi | EOA_REV_6_T_4311 | 9014208769 | 12 |
| 18 | Adilabad | Bazarhatnoor | Arati Rajeswar | EOA_REV_5_T_4323 | 9014208697 | 13 |
| 19 | Adilabad | Utnoor | Medi Sandhya rani | EOA_REV_8_T_4321 | 9281372096 | 13 |
| 20 | Adilabad | Boath | TIRKURVAR SAIKRISHNA | EOA_REV_7_T_4324 | 9014208693 | 14 |
| 21 | Adilabad | Gadiguda | Koppula Sai Prasad | EOA_REV_3_T_6225 | 9014208682 | 14 |
| 22 | Adilabad | Inderavelly | Guglath Veera | EOA_REV_3_T_4311 | 9014208767 | 14 |
| 23 | Adilabad | Talamadugu | Sajjan Pawar Keerthi | EOA_REV_6_T_4309 | 9014208751 | 15 |
| 24 | Adilabad | Utnoor | A. Jayasree | EOA_REV_3_T_4321 | 9014208759 | 15 |
| 25 | Adilabad | Inderavelly | Durgam Karuna | EOA_REV_2_T_4311 | 9014208784 | 19 |
| 26 | Adilabad | Bheempur | Pasula Venkatesh | EOA_REV_6_T_6223 | 9014208739 | 20 |
| 27 | Bhadradri Kothagudem | Bhadrachalam | B Shilpa | EOA_REV_2_T_4730 | 7794053521 | 1 |
| 28 | Bhadradri Kothagudem | Manuguru | Komaram Laxman Rao | EOA_REV_2_T_4727 | 8712629708 | 1 |
| 29 | Bhadradri Kothagudem | Mulkalapally | Doddakula Kesava Rao | EOA_REV_5_T_4750 | 9550551056 | 1 |
| 30 | Bhadradri Kothagudem | Dummugudem | Mohmmad Afrid | EOA_REV_2_T_4726 | 9390124157 | 2 |
| 31 | Bhadradri Kothagudem | Annapureddypalli | M Sandhya Rani | EOA_REV_3_T_6268 | 7093932937 | 10 |
| 32 | Bhadradri Kothagudem | Tekulapalli | Mohammed Abdul Ghouse | EOA_REV_8_T_4739 | 7780128743 | 17 |
| 33 | Bhadradri Kothagudem | Palvoncha | Yetti Sathyam | EOA_REV_2_T_4737 | 9849144527 | 19 |
| 34 | Bhadradri Kothagudem | Gundala | A BALARAJU | EOA_REV_4_T_4741 | 9573775559 | 20 |
| 35 | Hanumakonda | Khazipet | B Chandulal | EOA_REV_3_T_7538 | 8977768170 | 1 |
| 36 | Jagitial | Buggaram | Dontharaveni Nagaraju | EOA_REV_2_T_4414 | 8977769255 | 1 |
| 37 | Jagitial | Jagitial | B Srinivas | EOA_REV_2_T_6211 | 8977769257 | 1 |
| 38 | Jagitial | Jagitial | Narmula Naresh | EOA_REV_4_T_4395 | 8977769296 | 1 |
| 39 | Jagitial | Jagitial Rural | Dontharaveni Nagaraju | EOA_REV_2_T_4414 | 8977769255 | 1 |
| 40 | Jagitial | Jagitial Rural | Joginipelli Vamshi Kumar | EOA_REV_4_T_4412 | 8977769409 | 1 |
| 41 | Jagitial | Raikal | Korenga Mathaiah | EOA_REV_6_T_4395 | 8008458422 | 1 |
| 42 | Jagitial | Gollapalli | Bukya Gangadhar | EOA_REV_5_T_4412 | 9848122159 | 19 |
| 43 | Jangoan | Bachannapet | Gandham Jyothi | EOA_REV_2_T_4658 | 8977766024 | 1 |
| 44 | Jangoan | Devaruppula | Arre Reshma | EOA_REV_3_T_6257 | 8977769140 | 1 |
| 45 | Jangoan | Palakurthy | D Naresh | EOA_REV_4_T_4751 | 9281036987 | 1 |
| 46 | Jangoan | Palakurthy | P.Soumya | EOA_REV_2_T_6247 | 9281039566 | 1 |
| 47 | Jangoan | Palakurthy | Prasanna | EOA_REV_6_T_4618 | 6300988342 | 1 |
| 48 | Jangoan | Jangoan | Giriraju Anil Kumar | EOA_REV_4_T_4699 | 8977769130 | 11 |
| 49 | Jangoan | Narmetta | Gonella Kannaiah | EOA_REV_5_T_4675 | 8977769138 | 18 |
| 50 | Jayashankar Bhupalapalli | Bhupalpally | Maddela Ramana Kumar | EOA_REV_6_T_4681 | 8977768757 | 1 |
| 51 | Jayashankar Bhupalapalli | Ghanpur (Mulug) | Panchakapu Srinivas | EOA_REV_4_T_4684 | 8712499936 | 1 |

**తప్పుల డేటాపై పనితీరు అంచనా వద్దు**

ఫార్మర్ రిజిస్ట్రీ వంటి కీలక కార్యక్రమంలో ఏఈఓల పని పరిధి, నమోదుల సంఖ్య, సంబంధిత మండలం, ఉద్యోగ వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించిన తర్వాతే నివేదికలు రూపొందించాల్సిన అవసరం ఉందని సిబ్బంది కోరుతున్నారు. తప్పుల డేటా ఆధారంగా పనితీరును అంచనా వేయడం వల్ల తమపై అనవసరమైన ఒత్తిడి, అపోహలు ఏర్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల డేటాను డిజిటల్‌గా అనుసంధానం చేస్తున్న సమయంలో అధికారిక నివేదికల్లోనే ప్రాథమిక వివరాల్లో తప్పులు కనిపిస్తున్నాయన్న ఆరోపణలపై వ్యవసాయ కమిషనరేట్ ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను స్పష్టం చేయాలని క్షేత్రస్థాయి సిబ్బంది కోరుతున్నారు.

# నాగర్ కర్నూల్ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపక నియామకాల్లో అక్రమం

## స్థానిక అర్హులకు అన్యాయం, ఇష్టారాజ్యంగా పోస్టుల భర్తీ చేస్తున్న డీఐఈఓ!

**జోర్ధార్ ప్రతినిధి నాగర్ కర్నూల్ / హైదరాబాద్:**

**ఇంటర్ విద్య లో ఏం జరుగుతోంది?**

నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకుల (డిస్టర్బ్ గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకాల్లో జిల్లా ఇంటర్ విద్యాధికారి (డీఐఈఓ) తీవ్ర అవకతవకలకు పాల్పడుతున్నారని, కమిషనర్ కార్యాలయ మార్గదర్శకాలను, 18-06-2019 నాటి మెమో నెం.1934//1/2019-2ను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని ఫిర్యాదు వెల్లువెత్తింది. ఈ విషయంపై సమగ్ర విచారణ జరపాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందింది.

**తొమ్మిదేళ్లు పనిచేసిన స్థానికురాలికి మొండిచేయి - రంగారెడ్డి అభ్యర్థికి పోస్టు!**

ఆర్ఐడి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, కొల్లాపూర్ లో ఫిజిక్స్ పోస్టు ఖాళీగా ఉంది. శ్రీమతి డి. స్వప్న అనే అధ్యాపకురాలు 16-08-2016 నుండి 12-03-2025 వరకు 9 విద్యా సంవత్సరాలు అదే కళాశాలలో గెస్ట్ లెక్చరర్ గా పనిచేసి, టీజీపీఎస్సీ నియామకాల వల్ల డిస్టర్బ్ అయ్యారు.

ఆమె ఎన్నిసార్లు డీఐఈఓను కలిసి దరఖాస్తు చేసుకున్నా పరిగణనలోకి తీసుకోకుండా, రంగారెడ్డి జిల్లాకు చెందిన మరో వ్యక్తిని ఆ పోస్టులో సర్దుబాటు చేశారు. ఇది స్థానికతకు, నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకం.

**వచ్చిన పోస్టును లాగేసుకుని మరొకరికి కట్టబెట్టిన వైనం - బెదిరింపులు!**

ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొత్తపల్లి / గుండుమాల్‌లో జువాలజీ ఖాళీకి నారాయణపేట జిల్లాలో పనిచేసి డిస్టర్బ్ అయిన శ్రీమతి జి. గౌరి యాదవ్ ను మొదట సర్దుబాటు చేశారు. తర్వాత ఎలాంటి సరైన కారణం లేకుండా ఆమెను తొలగించి, ఆమె స్థానంలో మరొకరిని జీజేసీ గుండుమాల్ లో నియమించారు.

దీనిపై బాధిత అధ్యాపకులు వివరణ కోరగా, డీఐఈఓ అనుచితంగా ప్రవర్తిస్తూ "ఎవరికి ఫిర్యాదు చేస్తారో చూస్తా, రాష్ట్రంలో ఎక్కడా ఉద్యోగం రాకుండా చేస్తా" అంటూ బెదిరింపు వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**పేపర్ నోటిఫికేషన్ లేకుండా, సెలక్షన్ కమిటీ లేకుండా రాజకీయ నియామకం!**

నిబంధనల ప్రకారం జిల్లాలో లేదా ఉమ్మడి జిల్లాలో అర్హులైన డిస్టర్బ్ గెస్ట్ ఫ్యాకల్టీ లేకపోతేనే జిల్లా కలెక్టర్ అనుమతితో పేపర్లో నోటిఫికేషన్ ఇచ్చి, దరఖాస్తులు ఆహ్వానించి, మెరిట్ ఆధారంగా సెలక్షన్ కమిటీ ద్వారా నియామకం చేయాలి.

కానీ ఈ ప్రక్రియ ఏదీ పాటించకుండా, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులో శ్రీమతి వరలక్ష్మి మధుసూదన్ రెడ్డి ని నియమించి ప్రస్తుతం క్లాసులు చెప్పిస్తున్నారు. ఎలాంటి నోటిఫికేషన్ లేదు, కమిటీ లేదు. ఇది పూర్తిగా ఏకపక్ష, అక్రమ నియామకం.

**సమగ్ర విచారణ జరపాలి!**

**ఈ మూడు అంశాలపై వెంటనే సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నాం:**

**1) కొల్లాపూర్ ఫిజిక్స్ పోస్టులో అర్హురాలైన శ్రీమతి డి. స్వప్నను కాదనడం.**

**2) జువాలజీ పోస్టు నుండి శ్రీమతి జి. గౌరి యాదవ్ ను అకారణంగా తొలగించి వేరొకరికి ఇవ్వడం.**

**3) నిబంధనలు పాటించకుండా శ్రీమతి వరలక్ష్మి మధుసూదన్ రెడ్డిని పొలిటికల్ సైన్స్ లో నియమించడం.**

డీఐఈఓ బెదిరింపు వైఖరిపై చర్యలు తీసుకుని, అర్హులైన స్థానిక డిస్టర్బ్ గెస్ట్ ఫ్యాకల్టీకి న్యాయం చేయాలని విజ్ఞప్తి.

# కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణ మజ్దూర్ యూనియన్ హుజురాబాద్ డిపో గౌరవ అధ్యక్షుడిగా నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్‌రావును కార్మిక నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం హుజురాబాద్ బస్ డిపో వద్ద కార్మికులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగినప్పుడు వారికి అండగా నిలిచి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో టీఎన్‌యూ యూనియన్ గ్యారేజీ రీజినల్ కార్యదర్శి సాధుల కిషోర్, డిపో కార్యదర్శి టీఎస్ సింగ్, అధ్యక్షుడు జి. శ్రీనివాస్‌రెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ డిపో అధ్యక్షుడు ఎం. రమేష్, గ్యారేజీ కార్యదర్శి బాబు, ఏవీ రాజన్, ఎం. రవి, టీ. మహేష్, ఏవీ భాస్కర్, ఆర్. కిషన్, పి.ఎస్. రెడ్డి, బీజే లాల్, మహిళా కార్యదర్శి సుమలత, పి.బి.



లక్ష్మి, స్రవంతి, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో బతుకమ్మ వేడుకలకు

## బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం




తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుబాయ్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు దుబాయ్‌లో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

దుబాయిలో బతుకమ్మ వేడుకలకు హాజరు కావాలని ప్రతినిధులు గత నెలలో కేటీఆర్‌ను కలిసి ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు దుబాయి వెళ్లి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలని కేటిఆర్ సూచించారు. అక్టోబర్ 11, ఆదివారం దుబాయ్‌లోని శబాబ్ అల్ అహ్లీ స్పోర్ట్స్ క్లబ్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరగనున్న ఈ బతుకమ్మ వేడుకల్లో బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం పాల్గొననుంది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మను విదేశీ గడ్డపై, ఎడారి దేశంలో వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ , మాజీ ఎమ్మెల్యే బోధన్ షకీల్ అహ్మద్ హాజరుకానున్నారు

# పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



**జోగులాంబ గద్వాల్,(జోర్దార్ ప్రతినిధి):**పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాలుకు రూ.8,667గా ఉందని తెలిపారు. తూకాల్లో మోసాలు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు రవాణా, విద్యుత్, పోలీసు పరంగా ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

# అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**చేవెళ్ల,(జోర్దార్ ప్రతినిధి)**షాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామంలో బుధవారం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన కుటుంబాలకు అందుతాయని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిమ్మాన్పోళ్ల శ్రీరామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎం. బంధయ్య, సుభాష్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, అబ్దుల్ అబ్బాస్, వార్డు సభ్యులు రాములు, శ్రీశైలం, మాధవి, మరియమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు లేరు

## టీచర్‌కు భయమే లేదు!



- ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడి పర్యవేక్షణపై ప్రశ్నలు

**జోర్ధర్ న్యూస్,చేవెళ్ల ప్రతినిధి:**షాబాద్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో పర్యవేక్షణ లోపాలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంతో ఇంచార్జ్ బాధ్యతలను బాలరాజుకు అప్పగించినట్లు సమాచారం.

అయితే పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు విధుల సమయంలో నిద్రిస్తున్న దృశ్యం కనిపించిందన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. విద్యార్థులకు బోధించాల్సిన సమయంలో ఉపాధ్యాయుడు నిద్రలో ఉండటం పాఠశాల నిర్వహణ, పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోంది.

ప్రధానోపాధ్యాయుడు లేని సమయంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు, విధుల నిర్వహణపై సంబంధిత విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి, వాస్తవాలను పరిశీలించాలని వారు కోరుతున్నారు.

విధుల్లో నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యులు? పర్యవేక్షణ ఎందుకు కొరవడింది? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

# 'అగ్గిపెట్టె మచ్చ'

## అలియాస్ కిరణ్ కుమార్ మృతి

పాపులర్ కమెడియన్, యూట్యూబర్ 'అగ్గిపెట్టె మచ్చ' అలియాస్ కిరణ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. గత 4 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కిరణ్ కుమార్ తిరుపతిలోకి సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని అతని కుటుంబసభ్యులు తెలియజేశారు. తిరుపతికి చెందిన కిరణ్ కుమార్ యూట్యూబ్‌లో తనదైన స్టైల్ కామెడీ చేస్తూ 'అగ్గిపెట్టి మచ్చ'గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.

తీవ్ర అనారోగ్యంతో అక్టోబర్ 5న తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో కిరణ్ కుమార్‌కు డాక్టర్లు వెంటిలేటర్‌పై చికిత్సనందించారు. కిరణ్‌కుమా



ర్ చెప్పే డైలాగ్స్, ఎక్స్‌ప్రెషన్స్ తో నెట్టింట చాలా వీడియోలు, మీమ్స్ ట్రెండింగ్‌లో నిలుస్తూ మంచి నెట్టింట అతడికి మంచిఫ్యాన్ ఫాలోయింగ్ తెచ్చి పెట్టింది. కిరణ్‌కుమార్ మృతి పట్ల నెటిజన్లు, ఫాలోవర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతని కుటుంసభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం


# ప్రభుత్వ నిబంధనలకు తూట్లు: జరిమానాలు లేవు.. రికవరీలు లేవు.. డిఫాల్టర్ మిల్లర్లకు మళ్లీ ధాన్యం కేటాయింపులు!

- నిబంధనలను గాలికి వదిలేస్తున్న జిల్లా సివిల్ సప్లై అధికారులు
- రబీ 2022-23 ధాన్యం నిల్వల గోల్‌మాల్‌లో మొండికేసిన రికవరీ ప్రక్రియ
- ఎండీ స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ నిబంధనల ఉల్లంఘన

**జోర్దార్ తెలంగాణ బ్యూరో / :** రాష్ట్రంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ నిబంధనలను కొందరు అధికారులు పూర్తిగా తుంగలో తొక్కుతున్నారు. ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేస్తూ, ధాన్యం నిల్వల్లో భారీగా తేడాలు (షార్టేజీలు) ఉన్న డిఫాల్టర్ రైస్ మిల్లర్లపై ఎలాంటి జరిమానాలు విధించకుండా, ఎలాంటి రికవరీలు చేసుకోకుండానే మళ్లీ ధాన్యం కేటాయింపులు జరుపుతున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. అసలేం జరిగింది?రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో రబీ 2022-23 సీజన్‌కు సంబంధించి ఈ-టెండర్ల ద్వారా కేటాయించిన సీఎంఆర్ (జవీ=) ధాన్యాన్ని లిఫ్ట్ చేయడంలో, నిల్వ చేయడంలో తీవ్రమైన అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలలో తేలింది. రాష్ట్రవ్యాప్తంగా 30 జిల్లాల్లోని 314 రైస్ మిల్లులలో సుమారు 5,40,000 మెట్రిక్ టన్నుల (మీం) ధాన్యం కొరత మరియు దుర్వినియోగం జరిగినట్లు స్పష్టమైంది. దీనిపై తీవ్రంగా స్పందించిన తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి.ఎస్. చౌహాన్ , సంబంధిత జిల్లాల అడిషనల్ కలెక్టర్లు మ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
కార్పొరేషన్ ఎండీ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం:
నిబంధనలు పాటించని మరియు ధాన్యం మిస్సింగ్‌కు కారణమైన డిఫాల్టర్ రైస్ మిల్లర్లకు వెంటనే సెకండ్ నోటీసులు జారీ చేయాలి.గుర్తించిన కొరతలు మరియు అక్రమాలపై వివరణ కోరుతూ, 25% పెనాల్టీతో కూడిన రికవరీ ప్రక్రియను చేపట్టాలి. తదుపరి ధాన్యం కేటాయింపులను పూర్తిగా నిలిపివేస్తూ సదరు రైస్ మిల్లులను బ్లాక్‌లిస్ట్ చేయాలని స్పష్టం చేశారు.
, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉంది.

**నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపులు!**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిఫాల్టర్లుగా తేలిన మిల్లులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, జరిమానాలు వసూలు చేయాల్సి ఉండగా.జిల్లా సివిల్ సప్లై అధికారులు మాత్రం నిబంధనలకు తిలోదకాలిస్తున్నారు. ముఖ్యంగా జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింగరావు గారు ఎలాంటి జరిమానాలు వసూలు చేయకుండా, ఎలాంటి రికవరీ ప్రక్రియ చేపట్టకుండానే సదరు నిబంధనలకు విరుద్ధమైన మిల్లులకు నిరభ్యంతరంగా ధాన్యం కేటాయింపులు జరుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కింద నైతిక బాధ్యత వహించాల్సిన అధికారులే, నిబంధనలను ఉల్లంఘిస్తూ డిఫాల్టర్ మిల్లర్లకు కనుగోలు చేసి మళ్లీ ధాన్యం అప్పగిస్తుండటం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది తెలంగాణ రైస్ (కస్టమ్ మిల్లింగ్) ఆర్డర్-2015లోని క్లాజ్ (4) ఒ (7) నిబంధనలకు మరియు ఒప్పంద షరతులకు పూర్తి విరుద్ధమని స్పష్టమవుతోంది. ప్రభుత్వ ఖజానాకు మరియు సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, అధికారులు నిబంధనలను పక్కన పెట్టి మిల్లర్లతో కుమ్మక్కవుతున్నారనే విమర్శలు జోరందుకున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నిబంధనలను ఉల్లంఘించి ధాన్యం కేటాయింపులు చేస్తున్న అధికారులపై, బాధ్యులైన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# నా వీడియోలను మార్ఫింగ్ చేశారు: బీఆర్ఎస్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ ఫైర్



**హైదరాబాద్:** తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. తాజాగా, తనపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోప ణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులపై తాను వ్యతిరేకంగా మాట్లాడినట్లు తన వాయి స్‌ను, వీడియోలను ట్యాంపరింగ్ చేసి సర్క్యులేట్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఢిల్లీలో మీడి యాతో మాట్లాడిన చామల... బీఆర్ఎస్ నేతల పదేళ్ల అక్రమాస్తులను తాను బయటపెడు తున్నం దుకే ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. "బీఆర్ఎస్ నేతల అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే నాపై కక్షగట్టి మార్ఫింగ్ వీడియోలతో దాడి చేస్తున్నారు. ఈ కుట్రల వెనుక ఉన్న వారిపై కచ్చితంగా కేసులు పెడతాను" అని ఆయన హెచ్చరించారు.ఈ ఘటనపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ కూడా స్పందించారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిపై మార్ఫింగ్ వీడియోలు సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. తెలంగాణ రాజకీయాల్లో మార్ఫింగ్ వీడియోల వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# ఎస్సీ రోస్టర్‌లో మార్పులు చేస్తే ఉద్యమిస్తాం.. మంద కృష్ణ మాదిగ హెచ్చరిక



**హైదరాబాద్:** ఎస్సీ రోస్టర్ పాయింట్లలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణలో జనాభా ప్రాతిపదికన మాదిగలకు తగిన వాటా దక్కలేదని అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం రాత్రి జరిగిన ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సులో ఆయన మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్లను పెంచి, వర్గీకరణకు అనుగుణంగా మాదిగలకు 14 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు.సీఎం హామీ అమలు చేయాలిజనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఎస్సీ రిజర్వేషన్లను పెంచుతామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని మంద కృష్ణ కోరారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత రోస్టర్ సవరణ పేరుతో మరో వివాదానికి తెరతీయడం సరికాదన్నారు.ఐక్యంగా ఉద్యమిద్దాంకుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం కోసం మాలలు సహా అన్ని సామాజిక వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలపై వచ్చే మార్చిలో 'ఛలో హైదరాబాద్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలను కలుపుకుని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల నిర్మూలన కోసం ఉద్యమాలను కొనసాగిస్తామని మంద కృష్ణ తెలిపారు.

# దసరాకు సొంతూళ్లకు వెళ్లేవారికి గుడ్‌న్యూస్ - ఆర్టీసీ బస్సు మీ ఇంటికే వస్తుంది



**హైదరాబాద్:** సెలవులు వస్తున్నాయంటే విద్యార్థుల్లో ఎక్కడా లేని ఉత్సాహం వచ్చేస్తుంది. ఇంటికి వెళుతున్నామనే సంతోషం ఒకవైపు ఉంటే, సెలవుల కారణంగా వాహనాల రద్దీపై ఆందోళన మరోవైపు ఉంటుంది. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు తమ వస్తువులతో ప్రయాణాలు చేస్తూ అవస్థలు పడుతుంటారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఆర్టీసీ విద్యార్థులకు శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నగరం పరిధిలోని వసతిగృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు, దసరా సెలవులకు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు ఆర్టీసీ ప్రత్యేక రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేసింది. ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్ మంగళవారం వెల్లడించారు. విద్యార్థులు ఉండే వసతి గృహ ప్రాంతాలు, కళాశాలల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అంతేకాకుండా వివిధ గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, టౌన్‌షిప్‌లలో నివసించేవారికి వారి ప్రాంతానికే ప్రత్యేక బస్సులు పంపుతామన్నారు. అయితే కనీసం 30 మంది ప్రయాణికులు ఉండాలన్నారు.ఈ నంబర్లకు సంప్రదించండిబీరంగూడ, కూకట్‌పల్లి, లింగంపల్లి, గచ్చిబౌలి, పటాన్?చెరు, దుండిగల్, మియాపూర్, మాదాపూర్, బాలానగర్ నివాసితులు కూకట్‌పల్లి డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (డీఆర్ఎం) 99562 26148 ను సంప్రదించాలి.మల్కాజిగిరి, రేతిఫైల్, ఉప్పల్, సికింద్రాబాద్, ఏఎస్‌రావు నగర్, తార్నాకలో నివాసం ఉంటున్నవారు సికింద్రా బాద్ డీఆర్ఎంను - 99592 26142 సంప్రదించాలి.కళాశాలలకు, పాఠశాలలకు సెలవులు ఇచ్చే సందర్భాల్లో విద్యార్థులు తమ స్వగ్రామాలకు వెళ్తుంటారు. అయితే రైళ్లు, బస్సుల రద్దీ కారణంగా అనేక ఇబ్బందుకు పడుతూ తమ గ్రామాలకు చేరుకుంటారు. గతంలో ఈ తరహా సదుపాయాలు కరవై విద్యార్థులు అవస్థలు ఎదుర్కొన్నారు. ప్రయాణ రద్దీని దృష్టిలో ఉంచుకొని తమ ఊళ్లకు వెళ్లకుండా నగరంలోనే అనేకమంది విద్యార్థులు ఉండిపోయేవారు. ఆర్?టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యార్థులకు మేలు చేసే అవకాశం ఉంది.

# హైదరాబాద్ లో 30 మంది ముస్లిం ఓటర్ల తొలగింపు యత్నం.. బీజేపీ ఏజెంట్‌పై కేసు



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఓటర్ల జాబితా నుంచి 30 మంది ముస్లింల పేర్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై బీజేపీ బూత్ లెవల్ ఏజెంట్‌పై కేసు నమోదైంది. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఈ ఘటన రాజకీయంగా కలకలం రేపుతోంది.వివరాల్లోకి వెళితే, ముషీరాబాద్ నియోజకవర్గంలోని సూర్య నగర్ పోలింగ్ స్టేషన్ నెం. 210 పరిధిలో ఎస్. బాలచందర్ అనే బీజేపీ బూత్ ఏజెంట్, 30 మంది ఓటర్ల పేర్లను తొలగించాలని కోరుతూ సెప్టెంబర్ 28న ఫారం-7 దరఖాస్తులను సమర్పించారు. బాధితులంతా ముస్లిం వర్గానికి చెందినవారే. అధికారులు వాటిని మూకుమ్మడిగా స్వీకరించేందుకు నిరాకరించడంతో, అతను ఆ పత్రాలను అక్కడే వదిలివెళ్లినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై ముషీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్‌ఓ) టి. ప్రవీణ్ కుమార్ చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల అధికారులు జరిపిన విచారణలో ఆ 30 మంది ఓటర్లు వారి చిరునామాల్లోనే నివసిస్తున్నట్లు నిర్ధారణ అయింది. దీంతో, దురుద్దేశంతోనే బాలచందర్ ఈ చర్యకు పాల్పడ్డారని ఈఆర్‌ఓ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు బాలచందర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనపై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు తీవ్రంగా స్పందించాయి. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని, దీనిపై సిట్ విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మరోవైపు, ఈ ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఖండించారు. తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఫారం-7 దుర్వినియోగంపై నమోదైన తొలి ఎఫ్ఐఆర్ ఇదే కావడం గమనార్హం.

# అక్రమమని తేలితే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతా




**మహబూబ్ నగర్ :** అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ) తిప్పికొట్టారు. తాను అరగుంట భూమిని అక్రమంగా సంపాదించినట్లు రుజువు చేస్తే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతానని మంత్రులకు సవాలు విసిరారు.పాలమూరు జిల్లాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వందలాది ఎకరాల భూమిని సంపాదించారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మూడు సంవత్సరాలైన కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు నేటికి రుజువు చేయలేక పోయారని విమర్శించారు. వ్యతిరేక ప్రచారాలు చేస్తే చట్టబద్ధంగా ఎదుర్కుంటా మని హెచ్చరించారు.పానగల్ వ్యవసాయ క్షేత్రం తన కష్టార్జితమని వెల్లడించారు.663 సర్వే నంబర్ ఉబేద్దుల కొత్వాల్ చెందినదని, ఇందులో అధికారులపై ఒత్తిడి చేసి మా అమ్మాయికి చెందిన అరగంట అక్రమమని తేల్చారని ఆరోపించారు. ప్రభుతంపై నిత్యం పోరాడుతున్న తనపై వ్యక్తిగత కక్షకు పాల్పడుతున్నారు. అన్ని ఆస్తులు బహిరంగ పరుస్తా. మీకు చేతనైతే మీడియా సాక్షిగా తనపై చేసిన భూ ఆక్రమణలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. అసూయా, కుయుక్తులతో రాజకీయ మనుగడకు తావు లేదని, దమ్ముంటే ఛాలెంజ్ స్వీకరించి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని మంత్రులకు సూచించారు.

# విద్యుత్ కోతలపై రాయపోల్ మండలంలో రైతుల ధర్నా



**రాయపోల్ అక్టోబర్ అక్టోబర్ 7:** వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నా యని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం చేగుంట--గజ్వేల్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. గుర్రాల సోఫా, వీరనగర్ చౌరస్తాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో చేరుకునిప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలు చేశారు. అలాగేవిద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నీరు అందించేందుకు విద్యుత్ కోసం ఎదురు చూడాల్సి వస్తోందని, గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో సాగు తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. చేతికొచ్చిన పంటలు విద్యుత్ సరఫరా లేక నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించే వరకు కదిలేది లేదని స్పష్టం వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్పష్టమైన గజ్వేల్ ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. స్థానిక ఎసమస్య పరిష్కారంపై స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.

# తెలంగాణలో నీరో రాజ్యం కంటే దారుణ పరిస్థితులున్నాయి




**హైదరాబాద్:** కరెంట్ కోసం పవర్ స్టేషన్ల దగ్గర ధర్నాలు చేస్తున్నారు. జాతీయ రహదారులను దిగ్బంధిస్తున్నారు. పొట్టకొచ్చిన చేను ఎండిపోతున్నదని రైతులు పొగిలి పొగిలి ఏడుస్తున్నరని.. ముఖ్యమంత్రికి ఇవేవీ పట్టవు.. ఇవేవి వినబడవని శాసన మండలి బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల బ్రతుకులు ప్యారడైజ్ సినిమాలో మాలిక్ చేతిలో సవారీల బ్రతుకుల్లా మారాయని తెలంగాణలో నీరో రాజ్యం కంటే దారుణ పరిస్థితులు ఉన్నాయి. కేసీఆర్‌పైన నిరంతరం విషం చిమ్ముతున్నారని అన్నారు. ఢిల్లీకి సూట్ కేసులు ప్రతిపక్షంపై కేసులు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయని.. పోలీసులు ప్రతిపక్ష నేతల ఇళ్ల వద్ద బందీలుగా మారారు. కాంగ్రెస్ నేతల బౌన్సర్లలాగా పోలీసులు వ్యవహరిస్తున్నారని అన్నారు.బీఆర్ఎస్ నేతల రిమాండ్ ను కోర్టులు రిజెక్ట్ చేస్తున్నాయి. రాష్ట్రంలో బరితెగింపు పాలన నడుస్తోందని దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో బారికేడ్లు ఎక్కి నిరసన చేస్తున్నారు. ఢిల్లీలో బడే భాయ్ మోదీ కేసులు పెట్టలేదు. ఇక్కడ చోటే భాయ్ కేడీ అరెస్టులు చేస్తున్నారు.. మెడికవర్ హాస్పిటల్ ముందు ఫ్లెక్సీలు పెడితే అరెస్ట్ చేస్తారా..? కేసీఆర్ ఫామ్ హౌస్‌పై ఫ్లెక్సీలు పెట్టిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నించారు. బ్యూరో క్రాట్ ఫిర్యాదు చేస్తే అరెస్టు చేస్తారా..? అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు.మూడేళ్లలో కాంగ్రెస్ చేసిన ఘనత శూన్యం..లిక్కర్ తయారీకి నీళ్ల కరువు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అంటున్నారు. తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్‌పై వ్యక్తిత్వ హననానికి పాల్పడలేదా...? లేని రంకులు అంటగట్టి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టలేదా..? మూడేళ్లలో కాంగ్రెస్ చేసిన ఘనత శూన్యమని.. ప్రజాస్వామ్యం 7వ గ్యారెంటీ అని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు నిర్బంధాలు కొనసాగిస్తోంది. కేసీఆర్ నిరంకుశ పాలన నడుస్తోందని కొంతమంది మేధావులు అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏమైనా పాలంకుశ పాలన నడుస్తోందా...? రేవంత్ రెడ్డికి సమయం దగ్గర పడిందన్నారు.రేవంత్ రెడ్డి సీఎంగా, హోంమంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా నీ పరిస్థితి ఏంటి..? అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు.

# 42 బంతుల్లో సెంచరీ.. రోహిత్, విరాట్ సరసన టీమిండియా కెప్టెన్



: వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో శ్రేయస్ అయ్యర్ 42 బంతుల్లోనే తొలి టీ20 సెంచరీ బాదాడు. టెస్టు, వన్డే, టీ20 మూడు ఫార్మాట్లలో సెంచరీ సాధించిన 7వ భారత ఆటగాడిగా నిలిచాడు. రోహిత్, విరాట్, గిల్ లాంటి ప్లేయర్ల రికార్డు క్లబ్‌లో శ్రేయస్ చేరాడు.

భారత క్రికెట్ అభిమానులకు శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన వినోదాన్ని పంచాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 పోరులో కళ్ళు చెదిరే ప్రదర్శనతో హోరెత్తించాడు. సునాయాసంగా సిక్సర్లు భాది, విధ్వంసకర సెంచరీతో భారత్‌ను ఒంటి చేత్తో గెలిపించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో సెంచరీలు సాధించిన అత్యంత అరుదైన భారత దిగ్గజాల జాబితాలో శ్రేయస్ అయ్యర్ పేరు ముద్రించుకున్నాడు.

కేవలం 42 బంతుల్లోనే శతకంవెస్టిండీస్ విధించిన 172 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రేయస్ అయ్యర్ పూనకం వచ్చినట్లు ఆడాడు. కేవలం 42 బంతుల్లోనే తన తొలి టీ20 అంతర్జాతీయ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మొత్తం 43 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 237.21 స్ట్రైక్ రేట్‌తో 102 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. ఇషాన్ కిషన్ చక్కటి సహకారం అందించడంతో టీమిండియా 15వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని ఊదేసింది. మూడు ఫార్మాట్లలో సెంచరీల ప్రయాణం ఇదేశ్రేయస్ అయ్యర్ అంతర్జాతీయ వన్డేల్లో తొలి సెంచరీని 2020 ఫిబ్రవరి 5న న్యూజిలాండ్‌పై హ్యామిల్టన్‌లో సాధించాడు. ఆ తర్వాత టెస్టుల్లో అరంగేట్రం చేసిన తొలి మ్యాచ్‌లోనే (2021 నవంబర్ 25) సెంచరీ బాదాడు. ఇప్పుడు టీ20ల్లో కూడా సెంచరీ బాది, మూడు ఫార్మాట్లలో సెంచరీల మైలురాయిని చేరుకున్న సువర్ణ అధ్యాయాన్ని పూర్తి చేశాడు.

# హోమ్ లోన్ Vs ప్రాపర్టీ లోన్.. మీకు ఏది బెస్ట్..? ఈ చిన్న తప్పులతో జేబుకు చిల్లే..!




మనిషి జీవితంలో ఆర్థిక భద్రతను నిర్మించుకోవడంలో స్థిరాస్తుల కొనుగోలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుంది. సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికో లేదా ఇప్పటికే ఉన్న ఆస్తుల విలువ ఆధారంగా తక్షణ అవసరాలకు డబ్బుల కోసం బ్యాంకులు ప్రధానంగా రెండు రకాల లోన్ సౌకర్యాలను అందిస్తున్నాయి. అవే హోమ్ లోన్, ప్రాపర్టీ లోన్. ఈ రెండింటి నిబంధనలు పూర్తిగా వేర్వేరు కాబట్టి మీ ప్రస్తుత అవసరానికి తగినదాన్ని ఎంచుకోవడం ఎంతో ముఖ్యం. హోమ్ లోన్ అనేది కొత్తగా ఒక ఇంటిని, ప్లాట్‌ను కొనడానికి లేదా సొంత స్థలంలో నూతన ఇళ్లు నిర్మించుకోవడానికి మాత్రమే బ్యాంకులు మంజూరు చేసే లోన్. దీనిని పొందడానికి దరఖాస్తుదారుడికి మెరుగైన క్రెడిట్ స్కోర్‌తో పాటు లోన్ సకాలంలో చెల్లించగల స్థిరమైన ఆదాయం ఉండటం తప్పనిసరి. బ్యాంకుల మధ్య నెలకొన్న తీవ్ర పోటీ కారణంగా హోమ్ లోన్లకు వడ్డీ రేట్లు తక్కువగా ఉండటంతో పాటు 20 నుంచి 30 సంవత్సరాల వరకు సుదీర్ఘ కాలవ్యవధిలో రీపేమెంట్ చేసుకునే వెసులుబాటు లభిస్తుంది.

మరోవైపు ఆస్తిపై లోన్ అనేది ఇప్పటికే మీ పేరిట ఉన్న నివాస లేదా వాణిజ్య స్థలాన్ని బ్యాంకు వద్ద తాకట్టు పెట్టి నగదు పొందే పద్ధతి. ఇందులో వచ్చే నిధులను ఇంటి నిర్మాణానికే కాకుండా వ్యాపార విస్తరణ, ఉన్నత చదువులు, వివాహ ఖర్చులు లేదా అత్యవసర వైద్య ఖర్చుల వంటి ఏ అవసరానికైనా ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉపయోగించుకోవచ్చు. అయితే ఈ లోన్‌లో మీ ఆస్తి మార్కెట్ విలువను బట్టి మాత్రమే డబ్బులు వస్తాయి. ఉదాహరణకు మీ ఆస్తి విలువ రూ.1 కోటి ఉంటే బ్యాంకు రూల్స్ ప్రకారం రూ. 50 లక్షల నుండి రూ. 70 లక్షల వరకే లోన్ లభిస్తుంది తప్ప పూర్తి కోటి రూపాయలు ఇవ్వరు. ఈ రెండింటిలో ఏది మీకు సరైనదో తేల్చుకోవడానికి మీ అవసరమే గీటురాయి. మీరు కొత్తగా ఇంటిని తీసుకోవడం లేదా సొంత స్థలంలో కట్టుకోవాలనుకుంటే తక్కువ వడ్డీకే లభించే హోమ్ లోన్ బెస్ట్ ఆప్షన్. అలా కాకుండా ఇప్పటికే మీ వద్ద ఉన్న ఫ్లాట్ లేదా ఖాళీ స్థలాన్ని ఉపయోగించి కొత్త వ్యాపారం ప్రారంభించాలన్నా, లేదా పెద్ద మొత్తంలో డబ్బు అవసరమైనా దాన్నిపై లోన్ తీసుకోవడం సరైన అవుతుంది.

# రాడనుకున్నారా.. రాలేడనుకున్నారా.. 4 ఏళ్ల తర్వాత టీమిండియాలోకి భువీ రీఎంట్రీ..!




టీమిండియా టీ20 జట్టులో ఊహించని రీఎంట్రీ చోటుచేసుకుంది. న్యూజిలాండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల ౦20× సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. 16 మంది సభ్యులతో కూడిన ఈ స్క్వాడ్‌లో అనుభవజ్ఞుడైన పేసర్ భువనేశ్వర్ కుమార్ )కు చోటు దక్కింది. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత అతడు మళ్లీ భారత టీ20 జట్టులోకి వచ్చాడు. మరోవైపు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కు విశ్రాంతి ఇచ్చారు. సైడ్ స్ట్రెయిన్ గాయం కారణంగా ఇటీవల జట్టుకు దూరమైన వరుణ్ చక్రవర్తి పూర్తి ఫిట్‌నెస్ సాధించి తిరిగి స్క్వాడ్‌లోకి వచ్చాడు.

నాలుగేళ్ల తర్వాత భువీ రీఎంట్రీ..న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపికైన జట్టులో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న పేరు భువనేశ్వర్ కుమార్. 36 ఏళ్ల రైట్ ఆర్మ్ పేసర్ చివరిసారిగా 2022లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ సమయంలో భారత జట్టులో కనిపించాడు.ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన భువీ.. ౦20 ఫార్మాట్‌లో తన ప్రభావాన్ని కొనసాగించాడు. ముఖ్యంగా ×ూాలో అతడి ప్రదర్శన సెలెక్టర్లను ఆకట్టుకుంది. గత రెండు ×ూా సీజన్లలో =జదీ టైటిల్ విజయాల్లో భువనేశ్వర్ కీలక పాత్ర పోషించినట్లు ఇచ్చిన వివరాలు పేర్కొంటున్నాయి.గత 30 ఇన్నింగ్స్‌ల్లో భువనేశ్వర్ 45 వికెట్లు పడగొట్టాడు. 2026 ఖూ ౦20 లీగ్‌లోనూ 14 వికెట్లు తీసుకోవడంతో సెలెక్టర్ల దృష్టిని మరోసారి ఆకర్షించాడు. ఫలితంగా ఇప్పుడు భారత జట్టులోకి అతడికి కమ్‌బ్యాక్ దక్కింది.బుమ్రాకు విశ్రాంతి.. వరుణ్‌కు ఛాన్స్..న్యూజిలాండ్ టీ20 సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేయలేదు. రాబోయే ాణ×లపై దృష్టి పెట్టే ప్రణాళికలో భాగంగానే అతడికి టీ20ల్లో విశ్రాంతి ఇచ్చినట్లు సమాచారం.ఇక వరుణ్ చక్రవర్తి పూర్తి ఫిట్‌నెస్ సాధించి టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. సైడ్ స్ట్రెయిన్ గాయం కారణంగా వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌తో పాటు ఆసియా క్రీడలకు కూడా అతడు దూరమయ్యాడు. ఇప్పుడు న్యూజిలాండ్ సిరీస్‌తో తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టనున్నాడు.శ్రేయస్ అయ్యర్ కెప్టెన్..న్యూజిలాండ్‌తో ఐదు ౦20×లకు శ్రేయస్ అయ్యర్ (ాష్ట్రీవఖ్ఝం

# మ్యాచ్ మధ్యలో డేటా అయిపోందా? నో టెన్షన్.. రూ. 50 లోపు 5 ఉత్తమ డేటా బూస్టర్ ప్లాన్‌లు!




భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని తొలి టీ20 మ్యాచ్ జరుగుతోంది. అక్టోబర్ 6న, లక్నోలోని ఎకానా స్టేడియంలో జరుగుతోంది. అయితే మ్యాచ్‌లు చూస్తున్న సమయంలో డేటా అయిపోతుంటుంది. రోజువారీ ఇంటర్నెట్ వాడకం కారణంగా చాలా మంది తమ రోజువారీ 1.5+దీ లేదా 2+దీ కోటాను దాదాపుగా పూర్తి చేసి ఉంటారు. లైవ్ స్ట్రీమింగ్ సమయంలో బఫరింగ్ లేదా "డేటా ఓవర్" సందేశాలు మ్యాచ్ ఆనందాన్ని పాడు చేస్తాయి. అందుకే డేటా బూస్టర్ ప్లాన్‌ను పరిగణించండి. రిలయన్స్ జియో రూ.50 కంటే తక్కువ ధరకే అనేక సరసమైన డేటా బూస్టర్ ప్లాన్‌లను అందిస్తోంది. ఈ మ్యాచ్ కోసం మీకు ఉత్తమంగా సరిపోయే ఐదు డేటా ప్యాక్‌లను ఇప్పుడు చూద్దాం..జియో రూ.11 ప్లాన్:ఒకవేళ మ్యాచ్ చివరి ఓవర్ల ఉత్కంఠభరితమైన దశకు చేరుకున్నప్పుడు, డేటా అయిపోయిందని స్క్రీన్‌పై అకస్మాత్తుగా ఒక పాప్-అప్ కనిపిస్తే, ఈ ప్లాన్ మీకు పెద్ద ఆసరాగా నిలుస్తుంది. కేవలం రూ. 11తో చేసే ఈ రీఛార్జ్, ఒక గంట వ్యాలిడిటీతో 10 +దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఎలాంటి అంతరాయం లేదా బఫరింగ్ లేకుండా మ్యాచ్ చివరి 30 నుండి 40 నిమిషాలను హై క్వాలిటీలో చూడాలనుకునే వీక్షకులకు ఈ ప్యాక్ చాలా ఉత్తమమైనది. ఒక గంట తర్వాత లేదా డేటా కోటా పూర్తయినప్పుడు ఇంటర్నెట్ 64 ఖఎజూం వేగంతో కొనసాగుతుంది జియో రూ.19 ప్లాన్:ఒకవేళ మీ ఫోన్‌లో ఆ రోజుకు సరిపడా కొంత డేటా ఇప్పటికే మిగిలి ఉండి, మ్యాచ్ ముగిసేలోపు అది అయిపోతుందని మీరు భావిస్తే, రూ.19 ప్లాన్ అత్యంత పొదుపైన ఎంపిక కావచ్చు. ఈ ప్యాక్ 1 రోజు వ్యాలిడిటీతో 1+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. 480జూ లేదా 720జూలో మ్యాచ్ చూస్తూ, చివరి కొన్ని ఓవర్లను స్ట్రీమ్ చేయడానికి కొద్దిపాటి బ్యాకప్ మాత్రమే అవసరమైన వినియోగదారులకు ఇది చాలా అనువైనది. కోటా అయిపోయిన తర్వాత కూడా 64 ఖఎజూం వేగంతో అపరిమిత కనెక్టివిటీ కొనసాగుతుంది.జియో రూ.29 ప్లాన్:ఒకవేళ మీరు ఆ రోజుకి కేటాయించిన డేటా కోటాను దాదాపుగా వాడేసి, మొత్తం 20 ఓవర్ల మ్యాచ్‌ను మీ ఫోన్‌లోనే మొదలు నుండి చివరి వరకు చూడాలనుకుంటే, రూ.29 ప్యాక్ మీకు ఉత్తమంగా సరిపోవచ్చు. ఇది 2 రోజుల వ్యాలిడిటీతో మొత్తం 2+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. సాధారణంగా, 720జూ ఎఐ క్వాలిటీలో 3-3.5 గంటల ౦20 మ్యాచ్ చూడటానికి సుమారు 1.8+దీ నుండి 2+దీ డేటా ఖర్చవుతుంది. అందువల్ల ఈ ప్లాన్ మీరు మ్యాచ్‌ను పూర్తి చేయడంతో పాటు, మరుసటి రోజు కోసం కొంత డేటాను బ్యాకప్‌గా ఉంచుకోవడానికి కూడా వీలు కల్పిస్తుంది.జియో రూ.39 ప్లాన్:

మ్యాచ్ చూడటమే కాకుండా మ్యాచ్ తర్వాత సోషల్ మీడియా రీల్స్, స్కోర్‌కార్డ్ విశ్లేషణ, అర్ధరాత్రి వీడియో స్ట్రీమింగ్‌ను కూడా ఆస్వాదించాలనుకునే వారికి రూ. 39 ప్లాన్ ఉత్తమమైన ఎంపిక. ఈ ప్యాక్ 3 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. రోజుకు 3 +దీ చొప్పున మొత్తం

# ఏం క్యాచ్ రా ఛోటా ప్యాకెట్..




లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియం వేదికగా భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న తొలి ౦20×లో ఇషాన్ కిషన్ అద్భుత ఫీల్డింగ్‌తో మెరిశాడు. బౌండరీకి సమీపంలో దూసుకెళ్లి, నేలపై స్లైడ్ చేస్తూ అతడు అందుకున్న క్యాచ్ మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో మాథ్యూ ఫోర్డ్ కొట్టిన బంతిని ఇషాన్ రెండు చేతులతో ఒడిసిపట్టాడు. క్యాచ్ పూర్తి చేసిన వెంటనే ఇషాన్ ముఖంలో కనిపించిన ఆశ్చర్యమే ఆ ప్రయత్నం ఎంత కష్టమైనదో చెప్పింది. అంతేకాదు, అతడు వికెట్ కీపింగ్ గ్లోవ్స్ కూడా ధరించి లేదు. సంజూ శాంసన్ కీపింగ్ చేస్తుండటంతో ఫీల్డర్‌గా ఉన్న ఇషాన్ ఈ అద్భుతాన్ని సాధించాడు.బౌండరీ దగ్గర ఇషాన్ కిషన్ సూపర్ క్యాచ్..వెస్టిండీస్ ఇన్నింగ్స్ 15వ ఓవర్‌లో ఈ అద్భుత ఘటన చోటుచేసుకుంది. కుల్దీప్ యాదవ్ వేసిన బంతిని మాథ్యూ ఫోర్డ్ () డీప్ మిడ్ వికెట్ వైపు బలంగా కొట్టాడు.అసలు పరీక్ష అక్కడితో ముగియలేదు. బౌండరీ రోప్‌కు చాలా దగ్గరగా ఉన్న ఇషాన్.. క్యాచ్ తీసుకున్న తర్వాత తన శరీరం రోప్‌ను తాకకుండా అద్భుతమైన బ్యాలెన్స్ చూపించాడు. ఒక్క క్షణం ఆలస్యమైనా క్యాచ్ చేజారే అవకాశం ఉన్న పరిస్థితిలో అతడు టైమింగ్‌ను పర్ఫెక్ట్‌గా కలిపాడు.గ్లోవ్స్ లేకుండానే అద్భుతం..

ఈ క్యాచ్‌ను మరింత ప్రత్యేకంగా మార్చిన అంశం ఇషాన్ కిషన్ వికెట్ కీపింగ్ గ్లోవ్స్ ధరించి లేకపోవడం. ఈ మ్యాచ్‌లో సంజూ శాంసన్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.అయినా ఇషాన్ తన సహజమైన హ్యాండ్ స్కిల్స్‌తో బంతిని కంట్రోల్ చేశాడు. క్యాచ్ పూర్తయిన తర్వాత ఇషాన్

# అతి తక్కువ రీఛార్జ్‌తో ఇప్పుడు 380 రోజుల వ్యాలిడిటీ..




ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (దీూచీూ) తన వినియోగారులకు తక్కువ ధరల్లో అద్భుతమైన ప్లాన్స్‌ను తీసుకువస్తోంది. సాధారణంగా ఈ ప్లాన్‌కు 365 రోజుల వ్యాలిడిటీ ఉన్నప్పటికీ, శుభవార్త ఏమిటంటే, ఇప్పుడు కంపెనీ అదనపు వ్యాలిడిటీని అందిస్తోంది. అంటే ఇప్పుడు ఇది మొత్తం 380 రోజుల వ్యాలిడిటీని అందిస్తోంది. ఈ ప్లాన్‌లో లభించే ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం.బిఎస్ఎన్ఎల్ రూ. 2399 ప్లన్:దీూచీూ ఒక సంవత్సర కాలానికి రూ. 2,399 కే చవకైన ప్రీపెయిడ్ ప్లాన్‌ను అందిస్తోంది. సాధారణంగా ఈ ప్లాన్ వ్యాలిడిటీ 365 రోజులు ఉండగా, కంపెనీ ఇప్పుడు అదనంగా 15 రోజుల వ్యాలిడిటీని అందిస్తోంది. దీంతో మొత్తం వ్యాలిడిటీ 380 రోజులకు చేరుకుంది. ధర, వ్యాలిడిటీ వ్యవధి ఆధారంగా, ఈ ప్లాన్ రోజువారీ ఖర్చు రూ. 6.31 అవుతుంది.ఇప్పుడు మీకు 30+దీ అదనపు డేటా లభిస్తుంది:ఈ ప్లాన్ వ్యాలిడిటీ వ్యవధిని పొడిగించడంతో పాటు, అందించే డేటా పరిమాణాన్ని కూడా పెంచారు. ఈ ప్లాన్ కింద వినియోగదారులకు రోజుకు 2+దీ డేటా లభిస్తుంది. అంటే మొత్తం 380 రోజుల వ్యాలిడిటీతో, వినియోగదారులు ఈ కాలంలో మొత్తం 760+దీ డేటాను పొందుతారు. ఇది గత 365 రోజుల 730+దీ పరిమితి కంటే అదనంగా 30+దీ డేటా.ఈ ప్లాన్ తన వినియోగదారులకు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత కాలింగ్‌ను అందిస్తుంది. దీనివల్ల వారు ఏ నెట్‌వర్క్‌లోనైనా తమకు కావలసినంత సేపు మాట్లాడుకోవచ్చు. ఇందులో రోజుకు 100 ామీాలు కూడా ఉంటాయి. అంటే 380 రోజుల వ్యాలిడిటీతో, వినియోగదారులు మొత్తం 38,000 ామీాలను పంపవచ్చు.

ఇది పరిమిత కాల ఆఫర్ అని దీూచీూ తన శ (ట్విట్టర్) పోస్ట్‌లో ప్రకటించింది. ఈ ఆఫర్ అక్టోబర్ 1 నుండి అక్టోబర్ 15 వరకు చెల్లుబాటులో ఉంటుంది. అంటే, అదనపు వ్యాలిడిటీ పీరియడ్ పొందడానికి మీరు అక్టోబర్ 15 లోపు రీఛార్జ్ చేసుకోవాలి. ఈ తేదీ తర్వాత ప్లాన్ దాని సాధారణ 365 రోజుల వ్యాలిడిటీ పీరియడ్‌కు తిరిగి మారిపోతుంది. మీరు అదనపు వ్యాలిడిటీ పీరియడ్‌ను పాత ధరకే పొందాలనుకుంటే వెంటనే ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోండి.

వినియోగదారులు ఈ ప్లాన్‌ల వివరాలను తమ సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ వెబ్‌సైట్ లేదా బీఎస్ఎన్ఎల్ సెల్ఫ్-కేర్ యాప్ నుండి పొందవచ్చు. 1800-180-1503 నంబర్‌కు కాల్ చేయడం ద్వారా కూడా వినియోగదారులు ఈ ఆఫర్ గురించి సమాచారాన్ని పొందవచ్చని కంపెనీ తెలిపింది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# థియేటర్లలో దుమ్మురేపుతున్న చిన్న సినిమా



థియేటర్లలో దుమ్మురేపుతున్న చిన్న సినిమా.. లక్కీ ఛాన్స్ మిస్ చేసుకున్న కాంతార బ్యూటీ..కన్నడ సినీ వర్గాల్లో ఇప్పుడు ఒక చిన్న సినిమా సృష్టిస్తున్న కలెక్షన్ల సునామీ హాట్ టాపిక్‌గా మారింది. ఎలాంటి భారీ అంచనాలు లేకుండా బాక్సాఫీస్ వద్ద విడుదలైన 'ప్రేమద ఊరలి' (తెలుగులో 'ప్రేమనే ఊరిలో') చిత్రం కలెక్షన్ల పరంగా దూసుకుపోతోంది. విడుదలైన కేవలం 10 రోజుల్లోనే రూ. 16 కోట్ల వసూళ్లను సాధించి కన్నడ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ఇటు తెలుగులోనూ ఈ చిత్రం మంచి వసూళ్లతో దూసుకుపోతుంది. ఈ సినిమా ఘన విజయం సాధించిన వేళ, దర్శకుడు మనోజ్ కుమార్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. 'సప్త సాగరదాచే ఎల్లో' చిత్రంతో సౌత్ ఇండియా వ్యాప్తంగా విశేష గుర్తింపు తెచ్చుకున్న కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్‌ను ఈ సినిమాలో నటింపజేయాలని అనుకున్నారట. దర్శకుడు మనోజ్ కుమార్, రుక్మిణి అభినయానికి పెద్ద అభిమాని కావడంతో ఈ చిత్రంలోని ఒక కీలక పాత్ర కోసం ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆ సమయంలో రుక్మిణి వసంత్ వరుస సినిమాలతో బిజీగా ఉండటం, డేట్లు సర్దుబాటు కాకపోవడం వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి ఆమె తప్పుకోవాల్సి వచ్చింది. తక్కువ బడ్జెట్ సినిమా కావడంతో కాల్ షీట్ల సమస్యలను అధిగమించలేకపోయామని మేకర్స్ తెలిపారు.రుక్మిణి వసంత్ సినిమాలో నటించలేకపోయి నప్పటికీ, ఆమె ప్రభావం మాత్రం ఈ చిత్రంపై బలంగా పడింది. 'రుక్మిణి వసంత' అనే పేరు దర్శకుడికి బాగా నచ్చడంతో, కథలోని ఇద్దరు కథానాయికల పాత్రలకు 'రుక్మిణి', 'వసంత' అని నామకరణం చేశారు. అంతేకాకుండా, ఈ చిత్రానికి మొదట అనుకున్న టైటిల్ కూడా 'రుక్మిణి వసంత' కావడ విశేషం. ఆ తర్వాత ఈ టైటిల్‌ను 'ప్రేమద ఊరలి'గా మార్చారు.

ఓటీటీ

# ఇదెక్కడి సినిమా రా బాబూ.. ఓటీటీని షేక్ చేస్తున్న మూవీ.



ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులోకి వచ్చాక ప్రేక్షకుల కంటెంట్ అభిరుచి పూర్తిగా మారిపోయింది. థియేటర్లలో చూడలేని సస్పెన్స్, థ్రిల్లర్, రొమాంటిక్ డ్రామాలను డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో చూసేందుకు యూత్ బాగా ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలోనే బోల్డ్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కిన 'పాంచాలి' మూవీ నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీకి నెట్టింట తెగ రెస్పాన్స్ వస్తుంది.ఆధునిక సమాజంలోని ఓ విచిత్ర సాంప్రదాయాన్ని జోడించి ఈ కథను రూపొందించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అన్నదమ్ములు భూమి (అనుప్రియ గోయెంకా) అనే ఒకే మహిళను వివాహం చేసుకుంటారు. అయితే నగరంలో చదువుకుని ఆధునిక ఆలోచనలు ఉన్న ఐదో తమ్ముడు మాత్రం ఈ పురాతన సాంప్రదాయాన్ని పాటించడానికి తీవ్రంగా తిరస్కరిస్తాడు. ఆ ఐదో తమ్ముడిని కూడా తన వలలో వేసుకుని ఐదో భర్తగా మార్చుకోవడానికి ఆ మహిళ ఎలాంటి ప్రయత్నాలు చేసింది? ఆ కుటుంబం వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటి? అనే ఆసక్తికరమైన మలుపులతో ఈ కథ సాగుతుంది.ఆధునిక సమాజంలోని ఓ విచిత్ర సాంప్రదాయాన్ని జోడించి ఈ కథను రూపొందించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అన్నదమ్ములు భూమి (అనుప్రియ గోయెంకా) అనే ఒకే మహిళను వివాహం చేసుకుంటారు. అయితే నగరంలో చదువుకుని ఆధునిక ఆలోచనలు ఉన్న ఐదో తమ్ముడు మాత్రం ఈ పురాతన సాంప్రదాయాన్ని పాటించడానికి తీవ్రంగా తిరస్కరిస్తాడు. ఆ ఐదో తమ్ముడిని కూడా తన వలలో వేసుకుని ఐదో భర్తగా మార్చుకోవడానికి ఆ మహిళ ఎలాంటి ప్రయత్నాలు చేసింది? ఆ కుటుంబం వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటి? అనే ఆసక్తికరమైన మలుపులతో ఈ కథ సాగుతుంది.ఇందులో బాలీవుడ్ నటి అనుప్రియ గోయెంకా తో పాటు ఆమన్ వర్మ, అవినాష్ ముఖర్జీ కీలక పాత్రల్లో నటించారు. కథలోని బోల్డ్ సీన్స్, ఉత్కంఠ రేకెత్తించే ట్విస్టులు ప్రేక్షక లోకాన్ని ఆకట్టుకుంటున్నాయి. సుమారు 1 గంట 40 నిమిషాల రన్ టైమ్ ఉన్న ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో కలిసి కాకుండా ఒంటరిగా చూడటమే శ్రేయస్కరమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.ఇందులో బాలీవుడ్ నటి అనుప్రియ గోయెంకా తో పాటు ఆమన్ వర్మ, అవినాష్ ముఖర్జీ కీలక పాత్రల్లో నటించారు. కథలోని బోల్డ్ సీన్స్, ఉత్కంఠ రేకెత్తించే ట్విస్టులు ప్రేక్షక లోకాన్ని ఆకట్టుకుంటున్నాయి. సుమారు 1 గంట 40 నిమిషాల రన్ టైమ్ ఉన్న ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో కలిసి కాకుండా ఒంటరిగా చూడటమే శ్రేయస్కరమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# ఆ హీరో అంటే నాకు పిచ్చి.



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. తెలుగు, తమిళ చిత్రాల్లో ఎన్నో విజయవంతమైన సినిమాల్లో నటించిన ఆమె.. తన అందం, అభినయంతో భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితానికీ సమయం కేటాయిస్తున్న కాజల్.. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ సందర్భంగా సౌత్ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లను గ్లామర్ పరంగా చూపించే విధానంపై కాజల్ స్పందించారు. ముఖ్యంగా కథతో సంబంధం లేకుండా హీరోయిన్ల నడుమును చూపించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారనే అభిప్రాయంపై ఆమెను ప్రశ్నించగా.. గతంలో ఇలాంటి అపోహలు ఉండి ఉండొచ్చు కానీ ఇప్పుడు పరిస్థితులు క్రమంగా మారుతున్నాయని కాజల్ పేర్కొంది. ప్రేక్షకుల అభిరుచులతో పాటు ఇండస్ట్రీలో కూడా చాలా మార్పులు వచ్చాయని కాజల్ అంది. ఈ సందర్భంగా సౌత్ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లను గ్లామర్ పరంగా చూపించే విధానంపై కాజల్ స్పందించారు. ముఖ్యంగా కథతో సంబంధం లేకుండా హీరోయిన్ల నడుమును చూపించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారనే అభిప్రాయంపై ఆమెను ప్రశ్నించగా.. గతంలో ఇలాంటి అపోహలు ఉండి ఉండొచ్చు కానీ ఇప్పుడు పరిస్థితులు క్రమంగా మారుతున్నాయని కాజల్ పేర్కొంది. ప్రేక్షకుల అభిరుచులతో పాటు ఇండస్ట్రీలో కూడా చాలా మార్పులు వచ్చాయని కాజల్ అంది. ప్రస్తుతం సినిమాల్లో మహిళా పాత్రలకు, కథలో వారి ప్రాధాన్యానికి కూడా ఎక్కువ స్థానం లభిస్తోందనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఇక ఇదే ఇంటర్వ్యూలో కాజల్‌కు ఎదురైన మరో ఆసక్తికరమైన ప్రశ్న ఆమె ఫేవరెట్ హీరో గురించి. మీకు ఇష్టమైన హీరో ఎవరు.? అని అడగ్గా.. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ పేరు చెప్పింది ఈ అందాల తార. చిన్నప్పటి నుంచే సల్మాన్ ఖాన్ అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనే తన క్రష్ అని కాజల్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సినిమాల్లో మహిళా పాత్రలకు, కథలో వారి ప్రాధాన్యానికి కూడా ఎక్కువ స్థానం లభిస్తోందనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఇక ఇదే ఇంటర్వ్యూలో కాజల్‌కు ఎదురైన మరో ఆసక్తికరమైన ప్రశ్న ఆమె ఫేవరెట్ హీరో గురించి. మీకు



టాలీవుడ్ రౌడీ బాయ్, హీరో విజయ్ దేవరకొండ నటిస్తోన్న లేటెస్ట్ సినిమా 'రణబాలి'. గతంలో విజయ్ తో కలిసి ట్యాక్సీవాలా వంటి సూపర్ హిట్ సినిమాను తెరకెక్కించిన డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా చేస్తోంది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ దసరా కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రణబాలి సినిమా ప్రమోషన్లలో విస్తృతంగా పాల్గొంటున్నారు విజయ్- రష్మిక. వరుసగా ఇంటర్వ్యూలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండకు తన స్మార్ట్‌ఫోన్ గురించి ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది.

# ఈఎంఐల్లో ఐఫోన్ కొంటున్నారా? అయితే ఒక్కసారి హీరో విజయ్ మాటలు

టీమిండియా క్రికెటర్ విరాట్ కోహ్లీ వంటి స్టార్ సెలబ్రిటీలు కూడా కొత్త మోడళ్లు వచ్చినా పాత ఐ ఫోన్లనే ఉపయోగిస్తున్న విషయాన్ని యాంకర్ ప్రస్తావించారు. ' మీరు కూడా మంచి సంపాదన ఉన్న నటుడే కదా.. మరి కొత్త ఐఫోన్ ఎందుకు కొనలేదు' అని విజయ్‌ని ప్రశ్నించారు. దీనికి విజయ్ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ' ప్రస్తుతం నా దగ్గర ఉన్న ఫోన్ బాగానే పని చేస్తోంది. అది ఇప్పుడు నా అవసరాలను తీర్చుతున్నప్పుడు కొత్త ఫోన్ కొనాల్సిన అవసరం ఏముంది. అయినా పెద్ద హీరోలు, ప్రముఖులకు పలు సంస్థలు ఫోన్లు, గ్యాడ్జెట్లు, ఇతర ఖరీదైన వస్తువులను బహుమతులుగా ఇస్తుంటాయి. అందుకే సెలబ్రిటీలు ఉపయోగించే ప్రతి వస్తువును వారు సొంత డబ్బుచూపించుకోవడం కోసం అనవసరమైన వస్తువులు కొనుగోలు చేయకూడదు' అని సందేశమిచ్చాడు విజయ్. ప్రస్తుతం ఈ టాలీవుడ్ హీరో కామెంట్స్ తో కొనుగోలు చేస్తారని భావించకూడదు' అని విజయ్ చెప్పుకొచ్చారుఇక ఐఫోన్ లాంటి ఖరీదైన వాటిని కొనుగోలు చేసి దాన్ని సోషల్ మీడియాలో చూపించుకోవాలనే ఆలోచనలపై కూడా విజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఇంటి ఖర్చులను కూడా సరిగా నిర్వహించలేని పరిస్థితుల్లో కేవలం స్టేటస్ సింబల్ కోసం అప్పు చేసి ఖరీదైన ఫోన్ కొనడం సరైన నిర్ణయం కాదు. నిజంగా అవసరమైతేనే డబ్బు ఖర్చు చేయవచ్చు. కానీ కేవలం ఇతరులకు చూపించుకోవడం కోసం అనవసరమైన వస్తువులు కొనుగోలు చేయకూడదు' అని సందేశమిచ్చాడు విజయ్. ప్రస్తుతం ఈ టాలీవుడ్ హీరో కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. 'ఖరీదైన ఫోన్ల కోనుగోలు విషయంలో విజయ్ ఆలోచన కరెక్టే' అని నెటిజన్లు విజయ్ కు మద్దతుగా నిలుస్తున్నారు.

# : ఓటీటీలోకి వచ్చేస్తోన్న ఆనంద్, వైష్ణవి చైతన్య సూపర్ హిట్ మూవీ.



'బేబీ' వంటి మైండ్ బ్లోయింగ్ హిట్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన మూవీ 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' (జుజూఱఛ -- ఖీఱతీర్ ూవఎవర్వతీ). సిరివెన్నెల ఎంటర్‌టైన్‌మెంట్స్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ రొమాంటిక్ డ్రామాకు ఆదిత్య హాసన్ దర్శకత్వం వహించారు. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. అక్టోబర్ 9, 2026 నుంచి ఈ చిత్రాన్ని డిజిటల్ స్ట్రీమింగ్‌కు తీసుకువస్తున్నట్లు నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ , మలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.కథ విషయానికి వస్తే.. మిడిల్ క్లాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లిన ఒక కుర్రాడు.. అక్కడ ఎదుర్కొన్న అనుభవాలు, లవ్ అండ్ ఐడెంటిటీ క్రైసిస్, ఫస్ట్ సెమిసమలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.కథ విషయానికి వస్తే.. మిడిల్ క్లాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఉన్నత చదువుల కోసంస్టర్ లైఫ్ చుట్టూ ఈ కథ సాగుతుంది. ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యలతో పాటు సీనియర్ నటుడు శివాజీ, వాసుకి, కళ్యాణ్ శంకర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.మొదటి భాగంలో వచ్చే విలేజ్ , అబ్రాడ్ కామెడీ సీన్లు, ఆనంద్-వైష్ణవిల మధ్య కెమిస్ట్రీ, హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన సంగీతం (ముఖ్యంగా "సంచారమే" పాట) , తండ్రి-కొడుకుల మధ్య వచ్చే ఎమోషన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# ఐకానిక్ లుక్‌లో రష్మిక మందన్నా..



భారతీయ కర్నాటక సంగీత రంగంలో చెరగని ముద్ర వేసిన గానకోకిల, భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి. ప్రస్తుతం ఆమె బయోపిక్ వెండితెరపైకి తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు మేకర్స్. ఈ చిత్రంలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ఎంఎస్ సుబ్బలక్ష్మి పాత్రలో కనిపించనుంది. 'ఎంఎస్ -- ఎ లెగసీ ఆన్ స్క్రీన్' చిత్ర ప్రారంభోత్సవంలో రష్మిక రెండు విభిన్నమైన సాంప్రదాయ చీరల రూపాల ద్వారా, తెరపై తాను పోషించబోయే ఎంఎస్ సుబ్బలక్ష్మి గారికి నివాళులర్పించారు. అన్నింటికన్నా ఆకట్టుకున్న ముఖ్యమైన విషయం ఏంటంటే.. సుబ్బలక్ష్మి గారికీ, ఫ్యాషన్ ప్రపంచానికీ ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఆమె వేసుకునే ప్రత్యేకమైన రాయల్ బ్లూ కాంచీపురం పట్టు చీర ఎంతగా ప్రసిద్ధి చెందిందంటే.. ఆ రంగుకు ఫ్యాషన్ జగత్తులో ఏకంగా 'మీా బ్లూ' అని పేరు పడిపోయింది. భారతదేశంలో ఒక వ్యక్తి పేరిట ఒక రంగు ప్రసిద్ధి చెందడం బహుశా ఎం.ఎస్. అమ్మ విషయంలోనే జరిగింది. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా అదే ట్రెడిషనల్ 'మీా బ్లూ' కాంతులతో మెరిసిపోతూ ఎం.ఎస్. సుబ్బులక్ష్మి గారికి ఘనంగా నివాళులర్పించింది.భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి గారి బయోపిక్ ప్రాజెక్ట్ (మీా --ూ ూవస్త్రుఛఎ శీఅ ూఎతీవవఅ) సంబంధిత కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక మందన్నా, ప్రసిద్ధ కచేరీలలో ఎం.ఎస్. అమ్మ ధరించే సంప్రదాయ 'మీా బ్లూ' కాంచీపురం సిల్క్ చీరను ధరించి అందరి దృష్టినీ ఆకర్షించింది.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224